RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 247 ఆదివారం 06 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## హెచ్‌సీయూ వ్యవహారంపై స్పందించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



- హెచ్‌సీయూ ఉదంతాన్ని ప్రభుత్వం గుణపాఠంగా తీసుకోవాలన్న మాజీ సీఎం
- హెచ్‌సీయూ అంశం ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను దిగజార్చారని ఆగ్రహం

## కంచ గచ్చిబౌలి భూమి

# వివాదంపై రేవంత్ రెడ్డి సమీక్ష



- కంచ గచ్చిబౌలి భూముల కోర్టు కేసులపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- ఏఐ వీడియోల సృష్టిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని సీఎం ఆదేశం
- హెచ్‌సీయూ భూములు లాక్కున్నట్లు సోషల్ మీడియాలో కృత్రిమంగా సృష్టించడం వల్లే గందరగోళం
- వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయింది




# కష్టమైనా ఇష్టంగా పని చేస్తున్నా

- జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది
- జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పని చేస్తోంది
- పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం
- 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా ఉంటుంది
- అన్ని పరిష్కరిస్తాం - ముఖ్యమంత్రి చంద్రబాబు

## 'నక్సలైట్ లొంగిపోతే

# వారికి రూ.కోటి

- ఆయుధాలు వీడాలని అమిత్ షా పిలుపు
- నక్సలైట్లు లొంగిపోయేలా చేసిన గ్రామాలకు రూ.కోటి
- అభివృద్ధి పనులకు కేటాయిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన
- నక్సలైట్ చనిపోయే ఎవరూ సంతోషంగా ఉండరని వ్యాఖ్య



మావోయిస్టులు లొంగిపోయేలా చేసే గ్రామాలకు కోటి రూపాయల అభివృద్ధి నిధులు ఇవ్వనున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. 2రోజుల పర్యటనలో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిస్తున్న ఆయన, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బస్తర్ పాండుమ్ ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. అనంతరం ప్రసంగించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఈ ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అన్నారు. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని అమిత్ షా పిలుపునిచ్చారు. లొంగిపోయేవారు సాధారణ జీవితం గడపవచ్చని హామీ ఇచ్చారు. లేకుంటే ఉద్యమంలో మిగిలిపోయిన అతి కొద్దిమందిని త్వరలోనే భద్రతాదళాలు పట్టుకుంటాయని హెచ్చరించారు. ఆయుధాలతో గిరిజనుల అభివృద్ధిని అడ్డుకోవద్దని మావోయిస్టులకు హితవు పలికారు. మార్చి 2026 నాటికి నక్సల్ ముప్పును నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా పునరుద్ఘాటించారు. "బస్తర్‌లో బుల్లెట్లు, బాంబులు పేల్చిన రోజులు పోయాయి.

- వివరాలు 2 లో

## అమెరికాలో

# ధరల మంట, నిరుద్యోగం



- ఆర్థిక మాంద్యం తలెత్తే ప్రమాదం
- ప్రముఖ ఎకానమిస్ట్ సంచలన కామెంట్స్!
- త్వరలో అమెరికాలో ఆర్థికమాంద్యం
- నిరుద్యోగం పెరిగే అవకాశం
- జేపీ మోర్గాన్‌కు చెందిన ఆర్థికవేత్త మైఖేల్ ఫెరోలీ అంచనా

## మొదటిపేజీ తరువాయి

## హెచ్‌సీయూ వ్యవహారంపై స్పందించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ), కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు స్పందించారు. హెచ్‌సీయూ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు సరైనది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. హెచ్‌సీయూ విద్యార్థులకు, వారికి అండగా నిలిచిన పార్టీలకు బీఆర్ఎస్ అధినేత అభినందనలు తెలిపారు. హెచ్‌సీయూ ఉదంతాన్ని ప్రభుత్వం గుణపాఠంగా తీసుకోవాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టిందని అన్నారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దితే, దానిని నిలబెట్టుకోవడం ఈ ప్రభుత్వానికి చేతకాలేదని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక ప్రతిష్ఠను ఈ ప్రభుత్వం దిగజార్చిందని అన్నారు. హెచ్‌సీయూ అంశం ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను మరింత దిగజార్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మోసం చేశావ్ చంద్రబాబూ.. అసదుద్దీన్ ఓవైసీ ఘాటు వ్యాఖ్యలుద



వక్ఫ్ బిల్లును అడ్డుకుంటామని చెప్పి చంద్రబాబు మోసం చేశారంటూ ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మండిపడ్డారు. చంద్రబాబు చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకునే రకం కాదంటూ ఆయన వ్యాఖ్యానించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, "పిల్లనిచ్చిన మామనే మోసం చేసిన ఘనుడు చంద్రబాబు. గుజరాత్ అల్లర్ల సమయంలోనూ బాబు ముస్లింలను మోసం చేశారు" అని అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు."ఆ తర్వాత పదేళ్ల పాటు చంద్రబాబు అధికారానికి దురమయ్యాడు. ఇప్పటికే చంద్రబాబుకు 74 ఏళ్లు.. ఆయనకు భవిష్యత్ లేదు. చంద్రబాబు పాపాలకు లోకేష్ మూల్యం చెల్లించుకోక తప్పదు" అంటూ అసదుద్దీన్ వ్యాఖ్యానించారు.కాగా, సీఎం చంద్రబాబు వక్ఫ్ సవరణకు బిల్లుకు మద్దతివ్వడం పట్ల టీడీపీకి చెందిన మైనార్టీ నేతల్లో కూడా తీవ్ర అసంతృప్తి రాజుకుంటోంది. బిల్లుకు అనుకూలంగా ఓటేయడం ద్వారా ముస్లిం సమాజానికి టీడీపీ ఎంత ద్రోహం తలపెట్టిందో పార్లమెంట్ సాక్షిగా తేటతెల్లమైందనే చర్చ జరుగుతోంది. దీంతో పలువురు నేతలు పార్టీని వీడే యోచనలో ఉన్నట్లు గ్రహించడంతో ఒత్తిడి పెరిగిన సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర తీశారు. ఈ క్రమంలో ఏమాత్రం ఉపయోగం లేని మూడు సవరణలను ప్రతిపాదించి గొప్పగా ప్రచారం చేసుకున్నారు.

## పుంజుకున్న బీఎస్ఎన్ఎల్, కొత్తగా 55 లక్షల మంది కస్టమర్లు..మొత్తం ఎంతంటే





ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ నుంచి గుడ్ న్యూస్ వచ్చేసింది. ఈ కంపెనీ ఇటీవల కాలంలో కొత్తగా 55 లక్షల మంది కస్టమర్లను పెంచుకున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.దేశంలో ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ గత కొన్ని నెలలుగా వార్తల్లో నిలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా మళ్లీ వార్తల్లోకి వచ్చింది. అయితే ఈసారి గుడ్ న్యూస్ అని చెప్పవచ్చు. ఎందుకంటే బీఎస్ఎన్ఎల్ గత ఆరు నెలలలో 55 లక్షల (5.5 మిలియన్ల) కొత్త కస్టమర్లను పొందినట్లు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఇటీవల పార్లమెంటులో ప్రకటించారు. 2024 ఆగస్టు నుంచి 2025 ఫిబ్రవరి వరకు ఈ సంస్థ కొత్త కస్టమర్లను పొందింది. జూన్ 2023 నుంచి ఫిబ్రవరి 2025 వరకు, బీఎస్ఎన్ఎల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 85.5 మిలియన్ల నుంచి 91 మిలియన్లకు పెరిగింది. ఇది నిస్సందేహంగా బీఎస్ఎన్ఎల్ ప్రతిష్టను పెంచుతుందని చెప్పవచ్చు.

**కమర్షియల్ అండ్ సర్వీస్ రంగంలో**

ప్రైవేటు కంపెనీల గట్టి పోటి ఇస్తున్న సమయంలో కూడా బీఎస్ఎన్ఎల్ కస్టమర్ల సంఖ్యను పెంచుకోవడం విశేషమనే చెప్పాలి. అయితే ప్రైవేట్ సంస్థలు తమ రీఛార్జ్ ధరలను పెంచిన క్రమంలో అనేక మందికి బీఎస్ఎన్ఎల్ ప్రత్యమ్నాయ మార్గంగా నిలుస్తోంది. పొలిటికల్, కమర్షియల్ అండ్ సర్వీస్ రంగాలలో దాని ప్రతిష్టను పెంచడం కోసం బీఎస్ఎన్ఎల్ "కస్టమర్ సర్వీస్ మాసం"ను ప్రారంభించింది. ఇది ఏప్రిల్ నెలలో అమలు చేయనున్నారు. ఈ నెలలో, బీఎస్ఎన్ఎల్ తన వినియోగదారుల అభిప్రాయాలను సేకరించడం ద్వారా సేవా నాణ్యతను మెరుగుపరచుకోనుంది.ఈ క్రమంలో బీఎస్ఎన్ఎల్ తన నెట్‌వర్క్ సామర్థ్యాలను పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. జూన్ 2025 నాటికి 104,000 కొత్త 4 టవర్లను ఏర్పాటు చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే, దాదాపు 80,000 టవర్లు నిర్మించబడ్డాయి. ఈ టవర్లు ప్రత్యేకంగా స్వదేశీ సాంకేతికతతో నిర్మించబడ్డాయి. వాటిని నెట్‌వర్క్‌కు సులభంగా అప్‌గ్రేడ్ అయ్యేలా రూపొందించబడ్డాయి. కొత్త కస్టమర్ల సంఖ్య పెరగడంతో సంస్థ మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతోంది. ఇది ప్రభుత్వ యాజమాన్యంలోని ఒక సంస్థగా, ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోటీ పడి, బీఎస్ఎన్ఎల్ తన స్థానాన్ని పునరుద్ధరించుకుంది.బీఎస్ఎన్ఎల్ రోలౌట్‌ను పూర్తిచేసిన తర్వాత, నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టడం కూడా మొదలు పెట్టింది. నెట్‌వర్క్‌ను అనేక నగరాల్లో పరీక్షించి, పూర్తిగా అమలు చేయడానికి సిద్ధమవుతుంది. ప్రస్తుతం %దీూచీూ% పూణే, కోయంబత్తూర్, కాన్పూర్, విజయవాడ, కొల్లం వంటి ప్రధాన నగరాల్లో టెక్నాలజీ పరీక్షలు నిర్వహిస్తోంది. ఈ పరీక్షల విజయవంతమైతే త్వరలోనే దేశవ్యాప్తంగా 5 సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం, దేశంలో మొబైల్ సేవలు అందించే ప్రధాన కంపెనీలలో ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా, జియో, బీఎస్ఎన్ఎల్ ఉన్నాయి. ప్రస్తుతం వీటి మధ్యనే పోటీ కొనసాగుతోంది.

# 'నక్సలైట్ లొంగిపోతే వారికి రూ.కోటి'

మొదటిపేజీ తరువాయి



నక్సలైట్ సోదరులు ఆయుధాలు విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని నేను కోరుతున్నాను. మీరు మా సొంత ప్రజలు. ఒక నక్సలైట్ చనిపోతే ఎవరూ సంతోషంగా ఉండరు. ఆయుధాలు పట్టడం ద్వారా మీరు మీ గిరిజన సోదరులు, సోదరీమణుల అభివృద్ధిని ఆపలేరు. అభివృద్ధి ప్రక్రియలో భాగమైన లొంగిపోయిన నక్సలైట్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ లభిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ ప్రాంతానికి అభివృద్ధి అవసర. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐదేళ్లలో బస్తర్‌కు అన్నీ ఇవ్వాలని కోరుకుంటున్నారు. బస్తర్ 50 సంవత్సరాలుగా అభివృద్ధిని చూడలేదు. కానీ- పిల్లలు పాఠశాలకు వెళ్లినప్పుడు, మండల్లలో ఆరోగ్య సౌకర్యాలు ఉన్నప్పుడు, ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆరోగ్య బీమా ఉన్నప్పుడు మాత్రమే ఇది జరుగుతుంది. అయితే ఇది బస్తర్ ప్రజలు వారి ఇళ్లను, గ్రామాలను నక్సలైట్ రహితంగా మార్చాలని నిర్ణయించుకున్నప్పుడే అభివృద్ధి జరుగుతుంది"ద

**నక్సలైట్లు లొంగిపోతే రూ.కోటి!**

నక్సలైట్లు లొంగిపోవడానికి, మావోయిస్టు రహితంగా ప్రకటించుకోవడానికి సహాయపడే గ్రామాలకు రూ.1 కోటి అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ ఇప్పటికే ప్రకటించారని అమిత్? షా పేర్కొన్నారు. మోదీ పాలనలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి గ్రామానికి రూ. 1 కోటి లభిస్తుందని తాను ఆశిస్తున్నానన్నారు."నక్సలిజానికి వ్యతిరేకంగా మేము ద్విముఖ విధానంతో ముందుకు సాగుతున్నాము. అభివృద్ధికి ఆయుధాలు, ఐఈడీలు, గ్రెనేడ్లు అవసరం లేదు, అవసరమైనది కంప్యూటర్లు, పెన్నులు అని అర్థం చేసుకున్న వారు లొంగిపోయారు. 2025లో ఇప్పటివరకు మొత్తం 521 మంది నక్సలైట్లు ఆయుధాలు విడిచిపెట్టగా, గతేడాదిలో 881 మంది లొంగిపోయారు. లొంగిపోయే వారు జనజీవన స్రవంతిలో భాగమవుతారు. లొంగిపోని వారి సంగతి భద్రతా దళాలు చూసుకుంటాయి."

**'బస్తర్ పండుగను ఘనంగా నిర్వహిస్తాం'**

బస్తర్ పాండమ్ పండుగను అమిత్? షా అభినందించారు. వచ్చే ఏడాది జాతీయ స్థాయిలో దీనిని నిర్వహిస్తామని, ప్రారంభోత్సవానికి హాజరు కావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అభ్యర్థిస్తానని షా అన్నారు.

**'బస్తర్? నేతను కాంగ్రెస్ హత్య చేయించింది'**

1966లో హత్యకు గురైన బస్తర్ రాష్ట్ర నేత ప్రవీర్ చంద్ర భంజ్ డియోకు షా నివాళులర్పించారు. "ప్రవీర్ చంద్ర భంజ్ డియో 'జల్, జంగల్, జమీన్' (నీరు, అడవి, భూమి), గిరిజనుల సంస్కృతి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారు. అప్పుడు కాంగ్రెస్ నాయకులు ఆయన ప్రజాదరణను తట్టుకోలేకపోయారు. కుట్ర ద్వారా ఆయన్ని హత్య చేశారు" అని మంత్రి ఆరోపించారు. ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రులు అరుణ్ సావో, విజయ్ శర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు, దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో అమిత్? షా ప్రార్థనలు చేశారు.

# కంచ గచ్చిబౌలి భూమి వివాదంపై రేవంత్ రెడ్డి సమీక్ష




మొదటిపేజీ తరువాయి

కోర్టుల్లో కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివాదం ఎందుకు ఏర్పడింది. కోర్టులు ఏం చెప్పాయనే విషయాలపై సీఎం ఆరా తీశారు. కంచె గచ్చిబౌలిలోని సర్వే నంబరు 25లో గత పాతికేళ్లుగా అనేక ప్రాజెక్టులు నిర్మించారని, గతంలో ఎన్నడూ వివాదాలు, ఆందోళనలు లేవని అధికారులు సీఎంకు వివరించారు. అపార్టుమెంట్లు, ప్రైవేట్ భవనాలతో పాటు ఐఎస్‌బీ, ట్రిపుల్ ఐటీ, గచ్చిబౌలి స్టేడియం నిర్మించారని, అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం వంటి వివాదాలు రాలేదని చెప్పారు. అదే సర్వేనంబరులోని 400 ఎకరాలపైనే ఇప్పుడు ఎందుకింత వివాదం తలెత్తుతోందనే కోణంలో సమావేశంలో చర్చ జరిగింది. ఫేక్ వీడియో ప్రచారం : హెచ్‌సీయూ భూములు లాక్కున్నట్లు సోషల్ మీడియాలో కృత్రిమంగా సృష్టించడం వల్లే గందరగోళం తలెత్తిందని సమావేశంలో ఆందోళన వ్యక్తమైంది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు తెలిపారు.ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని వివరించారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా ఠండన్ లంటి వారు కూడా ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఫేక్ వీడియో మొదట పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ ఝా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలగించి క్షమాపణలు చెప్పారని, అయితే ప్రముఖులు ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు.ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణ : గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని సమావేశంలో ప్రభుత్వ పెద్దలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే తీరుగా పాకిస్తాన్, చైనా సరిహద్దుల వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఆందోళన వ్యక్తమైంది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టును కోరాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఏఐ ఫేక్ కంటెంట్?ను పసిగట్టేందుకు అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ జితేందర్, పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కష్టమైనా ఇష్టంగా పని చేస్తున్నా

మొదటిపేజీ తరువాయి

జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. ఇవాళ్టి రోజుల్లో సెల్‌ఫోన్ అందరికీ అత్యవసర వస్తువుగా మారిందన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని గుర్తు చేశారు. మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశమని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.అంతకుముందు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి చంద్రబాబు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా ముప్పాళ్లలో వెంకట్రావమ్మ ఇంటికి ముఖ్యమంత్రి వెళ్లారు. వారి కుటుంబసభ్యుల వివరాలు తెలుసుకున్నారు. ఆలోచన విధానంలో మార్పు రావాలని సీఎం పేర్కొన్నారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలన్నారు. జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని గుర్తు చేశారు."జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తా. నేనెప్పుడూ 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. నా ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి. తలసరి ఆదాయం పెరగాలి." '2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా ఉంటుంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చాం. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉంది. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి' అని చంద్రబాబు పేర్కొన్నారు."అమరావతి నిర్మాణం జరగాలి, పోలవరం కట్టాలి. సూపర్-6 కూడా అమలు చేయాలి. కష్టమైనా ఇష్టంగా పనిచేస్తున్నా అన్ని పరిష్కరిస్తాం. ఇక్కడ ఐదుగురు మార్గదర్శులు, 41 బంగారు కుటుంబాలు ఉన్నాయి. ఇంటికి కావాల్సిన అవసరాలు తీర్చే బాధ్యత నాది. గ్రామానికి కావాల్సిన అవసరాలు తీర్చే బాధ్యత నాది. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించే బాధ్యత మార్గదర్శులదే. ఒక నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుంది. ఒక నేత విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుంది. మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. డ్రెయినేజీ



సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తా. భూగర్భ డ్రెయినేజీ నిర్మాణాలకు ఏర్పాట్లు చేస్తాం." - చంద్రబాబు, ముఖ్యమంత్రి.జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని చంద్రబాబు వివరించారు. బంగారు కుటుంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని చెప్పారు. తెలివితేటలతో పని చేస్తే కష్టపడాల్సిన అవసరం లేదన్నారు. సమాజంలో గుర్తింపు, గౌరవం కావాలని ప్రతిఒక్కరూ ఆశిస్తారని తెలిపారు. సమాజానికి మనం ఉపయోగపడితే గుర్తింపు, గౌరవం దానంతట అదే వస్తుందని అన్నారు. పేదరికంలో ఉన్నవారు బంగారు కుటుంబంలో చేరవచ్చని వారిని మార్గదర్శులు ఆదుకుంటారని పేర్కొన్నారు. బాగా పనిచేసిన మార్గదర్శులను గుర్తించి సన్మానిస్తానని తెలియజేశారు. సమాజానికి ఎంతో కొంత ఇవ్వాల్సిన బాధ్యత సంపన్నులదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.'పీ-4 కార్యక్రమం ఒక చరిత్ర. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటిది జరగలేదు. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి వాటిని తగ్గించాలి. అందరూ పేదరికంలోనే పుట్టాం అవకాశాలను అందుకోవడమే ముఖ్యం. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపురాదు, మంచిపని చేస్తేనే వస్తుంది. ఎస్సీ వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితమే నిర్ణయించాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు' అని చంద్రబాబు తెలిపారు.వేదాద్రి-కంచల ఎత్తిపోతల పునరుద్ధరణ పనులకు రూ.15 కోట్లు ఇస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. సుబాబుల్ పంటకు మద్దతుధర ఇచ్చే అంశం సమీక్షిస్తున్నామని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రైల్వే జోన్ సాధించామని గుర్తుచేశారు. పీ-4 ద్వారా మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు.

# అమెరికాలో ధరల మంట, నిరుద్యోగం

మొదటిపేజీ తరువాయి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాలు అమెరికా భవిష్యత్తుపై పెను ప్రభావం చూపుతాయని ప్రముఖ బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ జేపీ మోర్గాన్ అంచనా వేసింది. ట్రంప్ ప్రతీకార సుంకాలు విధించిన నేపథ్యంలో 1.3 శాతంగా ఉన్న అమెరికా జీడీపీ మైనస్ 0.3శాతానికి పడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఫలితంగా అగ్రరాజ్యంలో ఈ ఏడాదే ఆర్థికమాంద్యం తలెత్తే ప్రమాదం ఉందని చెప్పింది. అమెరికా స్థూల దేశీయోత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని జేపీ మోర్గాన్‌కు చెందిన ఆర్థికవేత్త మైఖేల్ ఫెరోలి వెల్లడించారు.ప్రపంచ దేశాలపై ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాలే ఇందుకు ప్రధాన కారణమని, ఆర్థిక మాంద్యంతో అమెరికాలో నిరుద్యోగ రేటు 5.3శాతానికి పెరగనుందని మైఖేల్ ఫెరోలి అంచనా వేశారు. నిరుద్యోగ సమస్య ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ నివేదిక ప్రకారం మార్చిలో నిరుద్యోగ రేటు 4.2శాతంగా ఉన్నట్లు మైఖేల్ ఫెరోలి తెలిపారు. మార్చిలో ఉద్యోగ నియామకాలు బలంగా ఉన్నప్పటికీ కార్పోరేట్ మార్జిన్లు, వినియోగదారుల డిమాండ్‌పై ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రభావంతో ఉద్యోగ నియామకాలు తగ్గే ప్రమాదం ఉందని ఆర్థికవేత్తల అంచనా. రాబోయే రోజుల్లో నిత్యావసర ధరలు పెరగటం సహా వృద్ధిరేటు మందగిస్తుందని చెప్పారు. ఆర్థికవ్యవస్థను గాడినపెట్టేందుకు ఫెడరల్ రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు.ప్రపంచదేశాల నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే వస్తువులు 20శాతం కంటే ఎక్కువగానే తగ్గనున్నట్లు మరో ఆర్థికవేత్త జోనాథన్ పింగిల్ అంచనా వేశారు. రాబోయే త్రైమాసికాల్లో అమెరికా జీడీపీలో దిగుమతుల 1986కు ముందు స్థాయిలకు తగ్గే ప్రమాదం ఉందన్నారు.

**ప్రపంచ మార్కెట్లు పతనం**

భారత్ సహా అన్ని ప్రపంచదేశాలపై ప్రతీకార సుంకాలతో విరుచుకుపడ్డారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. తమతో వాణిజ్య లావాదేవీలు ఉన్న దేశాలన్నింటిపైనా ఆయన టారిఫ్‌లు విధించారు. భారత్- 26శాతం(27 నుంచి 26కు సవరించారు), వియత్నాం- 46 శాతం, ఇజ్రాయెల్- 17 శాతం టాపిఫ్?లు వేశారు. అన్ని దేశాల వారు కూడా తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో అమ్ముకోవచ్చని- కానీ కనీసం 10శాతం సుంకం చెల్లించాలని ట్రంప్ స్పష్టం చేశారు. భారత్?కు విధించిన మొత్తం 27 శాతం టారిఫ్‌లో 10 శాతం సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి రానుండగా.. మిగతాది ఏప్రిల్ 10 నుంచి విధించనున్నట్లు సమాచారం. ట్రంప్ చేసిన ప్రకటనతో స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. యూఎస్?తో పాటు అన్ని ప్రధాన మార్కెట్లు పతనమవుతున్నాయి.

# విద్య, ఉపాధి మరియు స్థానిక సంస్థలలోబిసిలకు42%రిజర్వేషన్లకు కల్పించాలి.బీసీల డిమాండ్




**తెలంగాణ సేన న్యూస్ :** బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో విద్య, ఉపాధి స్థానిక సంస్థలలోబిసిలకు42% రిజర్వేషన్లకు వ్యక్తిగత స్వేచ్ఛ యొక్క రక్షణ: చట్టం ద్వారా స్థాపించబడిన విధానం ప్రకారం తప్ప ఏ వ్యక్తి తన జీవితం లేదా వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోరు.ఆర్టికల్ 318. కొన్ని చర్యలు మరియు నిబంధనల ధ్రువీకరణ. ఆర్టికల్ 31 ఎలో ఉన్న నిబంధనల యొక్క సాధారణతకు పక్షపాతం లేకుండా, తొమ్మిదవ షెడ్యూల్‌లో పేర్కొన్న చర్యలు మరియు నిబంధనలు ఏవీ ఏవీ శూన్యమైనవిగా భావించబడవు, లేదా ఎప్పుడూ శూన్యంగా భావించబడవు, లేదా అటువంటి చర్య, నియంత్రణ లేదా నిబంధనలు ఏవైనా సమాధి యొక్క ఏవైనా జగడం లేదా ఏవైనా జగడం వల్ల ఏవైనా సంకీర్ణంగా తీసుకోబడవు, లేదా ఏవైనా సంకోచించవు, దీనికి విరుద్ధంగా ట్రిబ్యునల్, చెప్పిన ప్రతి చర్యలు మరియు నిబంధనలు, దానిని రద్దు చేయడానికి లేదా సవరించడానికి ఏదైనా సమర్థులైన శాసనసభ యొక్క అధికారానికి లోబడి ఉంటాయి.

**ఆర్టికల్ 31 సి. కొన్ని నిర్దేశక సూత్రాలకు ప్రభావం చూపే చట్టాల పొదుపు**

ఆర్టికల్ 13 లో ఉన్న ఏదైనా ఉన్నప్పటికీ, పార్ట్ %×౹% లో నిర్దేశించిన అన్ని లేదా ఏవైనా సూత్రాలను భద్రపరచడానికి రాష్ట్ర విధానానికి ఎటువంటి చట్టాన్ని ప్రభావితం చేసే ఏ చట్టాన్ని ప్రభావితం చేయదు, ఇది ఆర్టికల్ 14 లేదా ఆర్టికల్ 19 ద్వారా ఇవ్వబడిన హక్కులను కలిగి ఉందని, (ఆర్టికల్ 14 )లేదా ఆర్టికల్ 19 కు విరుద్ధంగా ఇవ్వబడదు, అది ఏవైనా, లేదా ఆర్టికల్ 19 కి విరుద్ధంగా ఉందని లేదా సంక్షిప్తం చేయబడదు అనే కారణంతో ఇది శూన్యంగా పరిగణించబడదు లేదా తీసివేయబడదు: ఏ చట్టాన్ని కలిగి ఉండకూడదు: ఇది ఒక ప్రకటనను కలిగి ఉండదు. అటువంటి చట్టాన్ని ఒక రాష్ట్ర శాసనసభ చేసిన చోట, ఈ వ్యాసం యొక్క నిబంధనలు అటువంటి చట్టం, అధ్యక్షుడి పరిశీలన కోసం రిజర్వు చేయబడిన తరువాత, అతని అంగీకారాన్ని పొందకపోతే అది వర్తించదు.

**(ఆర్టికల్ 162.)ఎగ్జిక్యూటివ్ పవర్ ఆఫ్ స్టేట్ యొక్క పరిధి. నిబంధనలకు లోబడి ఉంటుంది**

ఈ రాజ్యాంగం యొక్క, ఒక రాష్ట్ర కార్యనిర్వాహక అధికారం చట్టాలను రూపొందించడానికి రాష్ట్ర శాసనసభకు అధికారాన్ని కలిగి ఉన్న విషయాలకు సంబంధించి విస్తరిస్తుంది: ఒక రాష్ట్ర మరియు పార్లమెంటు శాసనసభకు చట్టాలు చేసే అధికారం ఉన్న ఏ విషయంలోనైనా, రాష్ట్ర కార్యనిర్వాహక అధికారం ఈ రాజ్యాంగం ద్వారా ఏవైనా చట్టవిరుద్ధంగా లేదా అక్కడ ఉన్న ఏవైనా చట్టవిరుద్ధంగా ఉన్న ఏవైనా చట్టవిరుద్ధంగా, రాష్ట్ర కార్యనిర్వాహక శక్తికి లోబడి ఉంటుంది.

ఆర్టికల్ 243 డి రాష్ట్ర శాసనసభ పంచాయతీలలో చట్టం ద్వారా రిజర్వేషన్లు అందించవచ్చు, వెనుకబడిన పౌరులకు అనుకూలంగా ఏ స్థాయిలోనైనా.

ఆర్టికల్ 243 టి రాష్ట్రం చట్టం ప్రకారం మునిసిపాలిటీలలో వెనుకబడిన తరగతి పౌరులకు అనుకూలంగా రిజర్వేషన్లు ఇవ్వవచ్చు.

ఆర్టికల్ 342 ఎ. వ్యాపారపరంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులు.

ఆర్టికల్ 366 (26 సి). సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులు అంటే కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం ప్రయోజనాల కోసం ఆర్టికల్ 342 ఎ కింద పరిగణించబడే వెనుకబడిన తరగతులు,

రాజ్యాంగాన్ని మరియు దాని కోసం విధానాన్ని సవరించడానికి పార్లమెంటు అధికారం.

రాజ్యాంగంలోని నిబంధనలను అదనంగా, వైవిధ్యం లేదా రద్దు చేయడం ద్వారా సవరించడానికి పార్లమెంటుకు ఉన్న రాజ్యాంగ అధికారంపై ఎటువంటి పరిమితి లేదు.

# అసత్య ప్రచారాలతో అభివృద్ధిని అడ్డుకుంటున్న బిజెపి, బిఆర్ఎస్

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**భువనగిరి తెలంగాణ సేన న్యూస్ ఏప్రిల్ 5 :** అసత్య ప్రచారాలు చేస్తూ, అభివృద్ధికి బిఆర్ఎస్ ,బిజెపి పార్టీ లు అడ్డుపడుతున్నాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కలిపిస్తే, శాశ్వతంగా కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది అనే భయం తో, సీఎం. రేవంత్ రెడ్డి మీద ప్రతికూలత ,కాంగ్రెస్ పార్టీని అయోమయం కు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.హైదరాబాద్ నగరం ఇతర నగరాలతో పోటీపడి అన్ని రంగాలలో అభివృద్ధి చెంద కూడదా ? మన యువతకు ఉద్యోగాలు రాకూడదా అని ప్రశ్నించారు.ఐటీ కి బెంగళూరు ,ఢిల్లీ ఎన్సిఆర్ గురుదాం ఎన్నో కంపెనీలు అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయని, గుర్తు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రైవేట్ కంపెనీకి ఇచ్చిన, భూమి మీద ఇంత రాద్ధాంతం చేయడం తగదు, అని హెచ్చరించారు.నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతో వచ్చిన తెలంగాణలో, లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రైమ్ ప్రాపర్టీ పై దావూద్ పెట్టుబడులకు సంబంధించిన అంశాలను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అన్నారు. తెలంగాణ మోడల్ , రైసింగ్ నిరుద్యోగులకు




ఉద్యోగాలు ఇయ్యాలి అని క్లారిటీ మా ప్రభుత్వానికి ఉంది అన్నారు.భూములను దోచుకుని ఆస్తుల కూడ పెట్టుకోవాలనే ఉద్దేశం మాది కాదు అని అన్నారు.ఈ విషయంలో రాష్ట్ర అభివృద్ధిపై బిఆర్ఎస్, బిజెపి చిత్తశుద్ధి ఏమిటి అర్థం విధితమవుతుంది అన్నారు.పదేళ్లు అధికారంలో ఏడు లక్షల కోట్లు కాజేసిన కెసిఆర్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారు అంటూ..... కచ్చితంగా చూస్తారు, అని వ్యంగ్యంగా చ లోక్తి విసిరారు. ఎందుకంటే 10 సంవత్సరాల కాలంలో ఏడు లక్షల కోట్లు ఎలా కాజేశాడు అని ప్రజలు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. అంతే తప్ప మిమ్మల్ని అధికారంలో నికి తేవడానికి కాదు ,మేము మంచి చేస్తున్న చెప్పడానికి నిదర్శనమే ఈ ఫేక్ పబ్లిసిటీ ఏ ఫోటో కనబడితే ఆ ఫోటో ఇక్కడ ఉంది అంటున్నారు అబద్ధపు వీడియోల తో దేశవ్యాప్తంగా అసత్య ప్రచారం కుట్ర పై మండిపడ్డారు.

**ప్రభుత్వ భూమిని కాపాడి అభివృద్ధి చేస్తే తప్పు ?**

వేల కోట్ల రూపాయల ప్రభుత్వము మీరు కాపాడుకొని అభివృద్ధి చేసుకుంటే తప్పు అని ఎంపీ చమల ప్రశ్నించారు.కంచ గచ్చిబౌలిలోని ప్రభుత్వ భూమి 400 ఎకరాలు ఐ ఎం జీ భారత్ అనే సంస్థకు చెందిన బిల్లీ రావుకు ఇవ్వడం జరిగిందని,అక్కడ ఏ పనులు చేపట్టక పోయేసరికి ,ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం జరిగింది అన్నారు. ఆ భూమిని చేకిచ్చుకుందామని చూసిన సదరు ప్రైవేట్ సంస్థ నుంచి ప్రభుత్వం భూమిని కాపాడుకోవడానికి 19 సంవత్సరాల సుదీర్ఘ కాలం పట్టింది అని తెలిపారు.ఈ భూమి పై బిఆర్ఎస్ బిజెపి నేతలు విచ్చలవిడిగా అసత్య ప్రచారాలు చేస్తున్నారు అని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధిని చూసి తట్టుకోలేక పోతున్నారు అని వివరించారు.

# రేవంత్ ప్రభుత్వానికి షాక్

## ఆర్టీసీ కార్మికులు సమ్మె వైపు ఈ నేల 7 ననోటీసు ఇవ్వనున్న ఆర్టీసీ కార్మికులు

**నిర్మల్ టౌన్ : ఏప్రిల్05: తెలంగాణ సేన్ న్యూస్ :** గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో విలీనం చేస్తామంటూ అడవిడి చేసి విల్లినం వరకు వెళ్లినప్పటికీ పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక తమకు న్యాయం జరుగుతది అనుకున్నప్పటికీ ప్రభుత్వం అటువైపు అడుగులు వేయకపోవడం ఆర్టీసీ సమస్యలు పరిష్కరించకపోవడం పట్ల కొన్ని రోజులుగా స్థానిక ఎండి సజ్జనర్ తో పాటు రావణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు కలిసినప్పటికీ సమస్య కొలిక్కి రావడంలేదని ఇలా అయితే ఆర్టీసీ కార్మికుల పరిస్థితి రోజున పడే ప్రమాదం ఉందని ఆఖరి పోరాటానికి సిద్ధం కావాలని జాక్ ఆధ్వర్యంలో ఎప్రిల్ 7 సోమవారం రోజు భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహిస్తూ లేబర్ కార్యాలయం అంజయ్య భవన్ వరకు ర్యాలీగా వెళ్లి ఆర్టీసీ యజమాన్యానికి తమ సమస్యలతో పాటు సమ్మె నోటీసు ఇవ్వడానికి నిర్ణయించుకున్నట్లు, కార్మిక లోకం కదిలి రావాలని టీఎంయూ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెడుతూ ప్రైవేటు కరణకు అడుగులు వేస్తున్నారని ఆ బస్సులను విరమించుకొని, ఆర్టీసీ కార్మికుల భవిష్యత్ కు ప్రభుత్వం అడుగులు వేయకపోవడం ఇప్పటికే ప్రవేట్ ఫారం అవుతుందంటూ సోషల్ మీడియా ప్రచారం కావడం పట్ల ఆర్టీసీ కార్మికులలో అభద్రత మొదలైంది. ప్రభుత్వం క్లారిటీ ఇవ్వకపోవడం ఓ కార్పొరేట్ వ్యవస్థ ఆర్టీసీని కొనుగోలు చేస్తున్న అపోహలు రావడంతో ఆర్టీసీ కార్మికులు ముక్కుముడిగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినందుకు సిద్ధమవుతుంది. ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఇప్పటికే డిపోలో వారీగా డివిజన్ రీజియన్ జోనల్, రాష్ట్ర వర్క్ షాప్ కమిటీ



సభ్యులందరికీ కూడా బాధ్యత తీసుకొని భారీ ఎత్తున సమీకరించుకొని బస్సు భవన్ వరకు ప్రదర్శన నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన కార్మిక హక్కులను హరిస్తున్న తరుణంలో హక్కుల సాధనకై కలిసి రావాలని అన్ని యూనియన్ సభ్యులను తో పాటు కార్మికులను ఏకం చేస్తూ ఆర్థిక ఇతర అంశాల సాధనకై ఆర్టీసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడానికి నిర్ణయించుక ఎన్నట్లు తెలుస్తోంది. ఉద్యోగ పర్వంలో అనుక్షణం అభద్రత స్థితిలో అవమానాలు కలిసి కేసుల రూపంలో ఉద్యోగానికి ప్రమాదంగా, ఉద్యోగ భద్రత ఊసేలేని దినాలతో కష్టపడే కండక్టర్ ,డ్రైవర్లకు మహాలక్ష్మి పథకంతో మరింత పాణాలు అరచేతిలో పట్టుకొని ఉద్యోగం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వీసులలో ఉన్న వారి సమస్యలే కాకుండా రిటైర్డ్ అయిన వారి సమస్యలు, పెండింగ్ లో ఉన్న బకాయిలు, పే స్కేల్, సిసిఎస్ బకాయిలు, డి ఏ బకాయిలు ప్రభుత్వ విలీనంతో తమ ఉద్యోగులకు సమస్య పరిష్కారం అవుతుందని అనుకున్నప్పటికీ హామీలకే పరిమితం కావడం కార్మికులలో అగ్రహానికి వ్యక్తం చేస్తుంది. ఎందుకంటే ఎలక్ట్రిక్ బస్సులు పేరట రాష్ట్రంలోని ఆర్టీసీ డిపోలు ప్రైవేట్ సంస్థల పరిధిలోకి వెళ్లిపోతున్నాయని ప్రచారం జరుగుతుంది. ఎలక్ట్రిక్ బస్సుల మెయింటైన్, చార్జింగ్ ,మినహా ఆపరేషన్స్ టీజీఎస్ ఆర్టీసీ ప్రైవేట్ కంపెనీలో కార్మికులు పనిచేయాల్సి వస్తుందేమోనని, సంస్థలో కొత్త బస్సులు కొనుగోలు జరుపకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక ప్రాధాన్యత ఎలక్ట్రిక్ బస్సులకు ఇవ్వడం ద్వారా తమ భవిష్యత్ అందాకారములకు వెళ్తుందన్న భయం పట్టుకుంది. ఆర్టీసీ కార్మికుల అపోహలను అనుమానాలను ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి. సమస్య పరిష్కరిస్తుందా సమ్మెకు తీసుకువెళ్తుందా ప్రభుత్వం లేదా ఆర్టీసీ కార్మికుల పైనే ఉంది.

# అధికారుల నిర్లక్ష్యం.. గొంతెండుతున్న పల్లెలు

**మిషన్ భగీరథ నీరు సరిపోక వ్యవసాయ భోరు**

**బావుల నుంచి తెచ్చుకుంటున్న మహిళలు.**

**బజార్ హాత్నూర్ మండల భోస్ర గ్రామం లో నీటి ఎద్దడి**



**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 05 (తెలంగాణ సేన) :** తాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. వేసవి ప్రారంభంలోనే తాగునీటి కటకట తీవ్రమవుతున్నది. గుక్కెడు మంచినీరు కోసం జనం నానాపాట్లు పడుతున్నారు. ఇక ఏప్రిల్,మే నెలల్లో నీటి ఎద్దడిని ఎలా ఎదుర్కోవాలన్న ఆందోళన వ్యక్తమవుతున్నరు.భోస్ర గ్రామం లో



తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదని పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని మాజీ ఎంపిటిసి సొంటకే గజానంద్ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. భోస్ర గ్రామం లొ ఉన్న బావి మరమతు చేయాలనీ ఎన్ని సార్లు , సమాచారం ఇచ్చినా మరమ్మతులు చేయించడం లేదని ఎంపిటిసి గజానంద్ ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి సొంటకే గజానంద్ కోరుతున్నారు. ఈ విషయమై బజార్ హత్నూర్ ఎంపీడీవో శ్రీనివాస్ సార్ చేపిన్న వచ్చి పోటోలు తీసి పోతున్నారు తప్ప చేసిది ఏమి లేదు అన్నారు. ఉన్న బావి పాడైందని వెంటనే పాలన అధికారి



గారికి మాట్లాడి నిధుల ద్వారా మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరాము చేయాలన్నారు. గ్రామంలో తాగునీటి కోసం రూ.లక్షలు వెచ్చించి నీటి ట్యాంకులు నిర్మించినా.. అవి ఏ మాత్రం ఉపయోగపడడం లేదు. అధికారులు మిషన్ భగీరథ నీరు అందిస్తామని చెప్పినా ఇంటింటికీ రావడం లేదు. ఒకవేళ వచ్చిన అది కూడా ఐదు లేదా ఆరు బిందెలు మాత్రమేనని భోస్ర గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు కళ్ళు తెరిచి వెంటనే నీటి సమస్య పరిష్కరించక పోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని గ్రామస్థులు తెలిపారు.

# బాసరలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**తెలంగాణ సేన న్యూస్ : నిర్మల్ జిల్లా :** బాసర మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ . 117 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త బాబు జగ్జీవన్ రామ్ గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు సంఘ సంస్కర్త సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత బాబు జగ్జీవన్ రామ్ అని కొనేడారు .జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని మాట్లాడుతూ.. బీహార్లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో 40 ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు.భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 117వ జయంతి వేడుకలు బాసరలో ఘనంగా జరిగాయి. బిజెపి కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని పలువురు నాయకులు కొనియాడారు. అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని వెల్లడించారు. జగ్జీవన్?రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు: దేశ రక్షణ మంత్రిగా బాబూ జగ్జీవన్ రాం వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని పవర్ రామారావు పటేల్ గుర్తు చేశారు. బాసరలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకల్లో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. ఆయన జీవితమంతా దేశం కోసం త్యాగం చేసి, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. బాసర మండల అధ్యక్షుడు పుట్నాల సాయినాథ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు ఈఎక్స్ జెడ్పిటిసి రమేష్. మాజీ సర్పంచ్ సతీష్ రావు. సిహెచ్ సాయినాథ్ .బిదూర్ రమేష్. శ్రీను. మాజీ జెడ్పిటిసి పోగుల రాజేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



**ముధోల్ ,ఏప్రిల్ 5 (తెలంగాణ సేన న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఏఐ సీసీ తెలంగాణా రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ ఆదేశాల మేరకు శనివారం ముధోల్ మండలంలోనిచించాల, తరోడా, వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసినజై బాపు ,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో సారంగాపూర్ ఏ ఎం సి చెర్మన్ అబ్దుల్ హది,ముధోల్ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి,ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు..ఈ సందర్భంగా వారు మహనీయులు బాపు భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన బాపూజీ,భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యొక్క అస్తిత్వాన్ని,వారి కృషిని గుర్తుచేశారు,వారు రాజ్యాంగంలో ప్రతి ఒక్క పౌరుడికి సమానత్వం, అధికారం,మరియు అన్ని విధాలుగా జీవించే స్వేచ్ఛ కల్పించారని పేర్కొన్నారు.దానికి అనుగుణంగా భారత రాజ్యాంగాన్ని సమర్థించారు, కేంద్రంలోని బీజేపీ పార్టీ రాజ్యాంగానికి విరుద్ధంగా పనిచేస్తుంని విమర్శించారు.పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని చెప్పారు,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు,ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ప్రసాద్, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, కిషన్ పటేల్, ప్రకాష్, గంగాధర్,భీమ్ రావు,అప్సర్ ఖాన్, అజమద్, సాయినాథ్, పోషట్టి , గంగాధర్ కార్యకర్తలు, తదితరులు,పాల్గోన్నారు.

# మిడ్జిల్ మండలంలో నల్లికుంట్ల రాజకీయాలు చేస్తున్నారు

## ప్రజాసేవకుడు కొప్పుల మధు



**మిడ్జిల్, తెలంగాణ సేన న్యూస్ :** మిడ్జిల్ మండలంలో రాజకీయ ముసుకుని అడ్డం పెట్టుకొని రాజకీయ నాయకులగా వారి ఆర్థిక లబ్ది చేకురుటకు నల్లికుంట్ల రాజకీయాలు చేస్తున్నారని. అభివృద్ధికి నోచుకోని వెనకబడిన డార్క్ మండలాన్ని ఎడారి మండలంగా మార్చడమే తప్పా మిడ్జిల్ మండల అభివృద్ధికై ఏ మాత్రం ఆలోచన సోయి ఉండదని. ఇలాంటి స్వార్థ రాజకీయ నాయకుల పట్ల మండల పరిధిలోని యువకులంతా అప్రమత్తంగా ఉండాలని వీరి భారీ నుండి మిడ్జిల్ మండల అభివృద్ధినీ యువత కాపాడుకోవాలని. మండల అభివృద్ధికై యువత కృషి చేయాలనీ కొన్ని గ్రామాలు కొన్ని తండాలు కలుస్తేనే మిడ్జిల్ మండల%శీ% ఏర్పాటు అయినదని మండల పరిధిలోని ప్రతీ గ్రామా పౌరుడు మిడ్జిల్ మండల హక్కుదారుడే అన్నా విషయం గమనించాలని. మండలంలో నల్లికుంట్ల రాజకీయాలను మరియు స్వార్థ రాజకీయాలను ఆవిరి చేయుటకై ఎదుగుతున్న యువతరమా అలోచించండని మన కన్లముందే జరుగుతున్న స్వార్థ రాజకీయ కుట్రలు అక్రమాలను శాంతియుతతో చట్టపరంగా అడ్డుకుందామని మండలం అభివృద్ధి వైపు అడుగులేద్దామని భారత రాజ్యాంగముతో కూడిన పారదర్శకమైన పరిపూర్ణమైన ప్రజాస్వామ్యం గల రాజకీయాలను రేపటి పౌరుల దార్శనికతకు నిదర్శనంగా నేటి యువతరం రాజకీయ ప్రస్థానముకై అడుగులేయాలని మరియు మిడ్జిల్ మండల రాజకీయాలపై పత్రికముఖంగ ప్రజాసేవకుడు కొప్పుల మధు మాట్లాడారు.

# బాబు జగ్జీవన్ రామ్ యువతకు ఆదర్శం

## ఆత్మ కమిటీ ఛైర్మన్ మల్లారెడ్డి



**తెలంగాణ సేన న్యూస్ :** భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం గజ్వేల్ పట్టణంలో స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఆదర్శం బాబు జగ్జీవన్ రామ్ అని చదువుతోనే ప్రజల జీవితాలు బాగుపడతాయని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, బాబు జగ్జీవన్ రామ్ కోరుకునేవారని, ఉప ప్రధానిగా భారతదేశానికి చేసిన సేవ మరువలేనిదని, వారు చూపిన బాటలో యువత పయనించాలని, అన్నారు, కులరహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడిన, బడుగు బలహీన వర్గాల నేత, దేశ మాజీ ఉప ప్రధాని, దేశ స్వాతంత్రం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహా నేత బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు గంగిశెట్టి రాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, రాజమణి రాంరెడ్డి,స్వామి, ప్రణయ రాజశేఖర్ రెడ్డి, ఆర్ అండ్ ఆర్ కాలనీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండ్ల వేణుగోపాల్, నాయిని శ్రీనివాస్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన పంజాల రవి గౌడ్

**తెలంగాణ సేన న్యూస్ :** నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ అని కాంగ్రెస్ నాయకుడు. పంజాల రవి గౌడ్ అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన గుండు నరేష్ కు 37,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన పంజాల రవి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని అన్నారు హైదరాబాద్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్వార్టర్స్ లో గుండు నరేష్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేయడం జరిగిందని అన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని ఓటాయికి చెందిన రాధారపు కవిత వీరస్వామి 30,000 రూపాయల గల చెక్కు తగిడి సరిత / వసంతరావు 60,000 రూపాయల గల చెక్కు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు అందజేసిన ఓటాయి కాంగ్రెస్ పార్టీ కమిటీ గౌరవ అధ్యక్షులు గట్టి రాములు. గ్రామ కమిటీ అధ్యక్షులు పెండ్యాల సారంగపాణి.మండల రామచందర్ బూత్ కమిటీ అధ్యక్షులు.తురుష దామోదర్ యూత్ మండల నాయకులు. ఎరుకల రాజ్ కుమార్ మాజీ ఉప సర్పంచ్.ల్యాధల్ల సోమనర్సు మాజీ ఉపసర్పంచ్. యేషబోయిన ఎల్లయ్య మాజీ ఉపసర్పంచ్. దనసరి సాయి యూత్ నాయకులు.పున్నం కుమార్ బీసీ సెల్ నాయకులు తురస నారాయణ లు పాల్గొన్నారు.

# భువనగిరిలో జగ్జీవన్ రావు జయంతి




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ఏప్రిల్ 5 :** బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని ఈరోజు భువనగిరి పట్టణంలో స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద బాబు జగజీవన్ రామ్ పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ , ఉమ్మడి నల్లగొండ బిజెపి మాజీ అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వరరావు , బిజెపి రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి నరోత్తం రెడ్డి , బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వేముల అశోక్, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, ఎస్సీ మోర్చా నాయకులు మేడి కోటేష్ మాజీ కౌన్సిలర్లు నల్లమాసు వెంకటేశ్వర్లు, నర్సింహ చారి డి లక్ష్మీనారాయణ, ఉడుత భాస్కర్, కలకొండ రాము, నాగరాజు, కలకుంట్ల రమేష్ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**ముధోల్,ఏప్రిల్ 5(తెలంగాణ సేన్ న్యూస్ :** బడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ముధోల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి బీజేపీ నాయకులు తాటేవర్ రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం బాబు జగ్జీవన్ రామ్ ఎంతగానో కృషి చేశారన్నారు. స్వాతంత్రానికి మునుపే ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో అతిపిన్న వయస్కుడిగా కేంద్ర మంత్రి బాధ్యతలు నిర్వహించారు. రాజకీయాల్లో రావాలనుకునే యువత జగ్జీవన్ రావ్ ని ఆదర్శంగా తీసుకొని పేద ప్రజల కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్, నాయకులు జీవన్, తుకారం, సాయి చంద్, సాయినాథ్,మోచి సంఘం సభ్యులు భూమన్న, అబ్బయ్య, సాయిలు, సురేష్,తదితరులు, పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 06 - 04 - 2025

## బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడు నాయిని యాదగిరి



**తెలంగాణ సేన న్యూస్ :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని, ఉప ప్రధానిగా భారతదేశానికి విశేష సేవలు అందించిన మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పల ప్రవీణ్, ఫారుక్ జానీ,తిరుపతి, ఆంజనేయులు గౌడ్, సమీర్, ఇర్షాద్, నరసింహ, దాసు,రాజు గౌడ్,శ్రవణ్ రావు,మహేశ్వర్, మీర్జా జమీర్ బేగ్, షేర్ల భాస్కర్,రాజు,నరేష్, శ్రవణ్ కుమార్ మోచే ప్రభాకర్, మైస నాగరాజు, మైస ఎల్లం, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## సమతా వాది బాబు జగ్ జీవన్ రామ్

తంగళ్ళపల్లి



**భువనగిరి ప్రతి నిధి తెలంగాణ సేన న్యూస్ ఏప్రిల్ 5 :** సంఘసంస్కర్త సమత వాది డాక్టర్ బాబు జగ్ జీవన్ రామ్ అని పిసిసి డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్ నివాళులర్పించారు. కార్యక్రమంలో టిపిసిసి మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ, సీనియర్ నాయకుడు శెట్టిబాలయ్య యాదవ్ ,ఎస్సీ విభాగం కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, బుగ్గ మైసయ్య, కాంగ్రెస్ నాయకులు కూర శివకుమార్ మొగుల లక్ష్మయ్య, రమేష్, పిట్టల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన. ఉద్యమకారుడు గుమ్మడి సతీష్



**తెలంగాణ సేన న్యూస్ :** బషీర్బాగ్ హైదరాబాద భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానం. దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు ఎనలేని కృషిచేశారు. ఆయన ఆశయ సాధన కోసం స్వాతంత్ర సమరయోధుడు తొలి దళిత ఉప ప్రధాని డా!! బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ, జయంతి ఉత్సవాల.సందర్భంగా గుమ్మడి సతీష్ మాదిగ %దీ=హా% పార్టీ ఉద్యమ నాయకుడు బషీర్బాగ్ ఉన్న జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన... ఎమ్మార్పీఎస్




**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ లో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తూ. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానం. దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు ఎనలేని కృషిచేశారు. ఆయన ఆశయ సాధన కోసం స్వాతంత్ర సమరయోధుడు తొలి దళిత ఉప ప్రధాని డా!! బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ, జయంతి ఉత్సవాల.సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మం,చిన్నమాదిగా రహమత్ నగర్ లో ఉన్న జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఎం చిన్న మాదిగా బీ.సాయి మాదిగా సురేష్ మాదిగా మం. దేవదాస్ మాదిగా వెంకటేష్ మాదిగా వెంకటేష్ మాదిగా తదితర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జై బాపు,,జై భీమ్. జై సంవిధాన్



**మహుబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన ఎప్రిల్ :** పెద్దఎత్తున నినాదాలు పలికిన నాయకులు కాంగ్రెసు పార్టీ శ్రేణులు డాక్టర్ బి,ఆర్ అంబెద్కర్ ఆశయాలను నెరవేర్చాలి. చిన్నగూడూర్ మండల కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జె రాంచంద్రు నాయక్ గారి ఆదేశాల మేరకు ఈరోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లుఆధ్వర్యంలో దాశరధి సెంటర్ నుంచి అంబెద్కర్ విగ్రహం వరకు ర్యాలీతో వచ్చి పెద్దఎత్తున నినాదాలు చేస్తు జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ సెంటర్లో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ, సమానత్వంను బీజేపీ హరిస్తుందని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు.అదేవిధంగా మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని అన్నారు.అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్పింస్తోందని తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూగులోత్ బిక్కు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుధగాని నాగేష్ ,కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ ఆవుల బిక్షం,మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న,కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి పట్ల రవి కిరణ్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు దాసరి రాజు,పిట్టల రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు దుండి వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శ్రీనివాస్, గంగరబోయిన శ్రీను, వెంకన్న గుండ్ల వెంకన్న, భద్రయ్య, గంగాదారి ఉపల్లయ్య, భూక్య వెంకన్న, వెంకటియా, రసాల వెంకన్న మురళి పది గ్రామ పంచాయతీల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



**తెలంగాణ సేన న్యూస్ :** హైదరాబాద్ బషీర్బాగ్ భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తూ. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానం. దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు ఎనలేని కృషిచేశారు. ఆయన ఆశయ సాధన కోసం స్వాతంత్ర సమరయోధుడు తొలి దళిత ఉప ప్రధాని డా!! బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ, జయంతి ఉత్సవాల.సందర్భంగా పద్మ శ్రీ !! మంద కృష్ణ మాదిగ బషీర్బాగ్ లో ఉన్న జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ గారు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టి వీ నరసింహారావు మాదిగ గారు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా ప్రధాన నాయకత్వం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బీఎస్పీ పార్టీ రాష్ట్ర నాయకుడు దార్ల శివరాజ్ జన్మదిన వేడుకలు



**మహుబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన ఎప్రిల్ :** పుట్టిన రోజు సందర్భంగా దార్ల శివరాజ్ మాట్లాడుతూ నా పుట్టినరోజు సంధర్భంగా కేక్స్ కట్ చేపించిన ఫోన్ కాల్స్, వాట్సప్ స్టేటస్, మెసేజ్, గ్రూప్స్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆత్మీయులు, బంధువులు,శ్రేయోభిలాషులు, అన్నలు, తమ్ములు,నాయకులు,కార్యకర్తలు, ఇతర పార్టీల నాయకులు ఇలా ప్రతీ ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.మీ ప్రేమకు నేను ఎప్పుడూ రుణ పడి సదా మీ సేవలో వుంటానని హృదయ పూర్వకంగా తెలియజేస్తున్నాను.

# సామాజిక విప్లవానికి చేసిన కృషి ఎనలేనిది

### డాక్టర్ బాబు జగ్ జీవన్ రామ్ జయంతి వేడుకలలో కలెక్టర్ హనుమంతరావు




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేనా న్యూస్, ఏప్రిల్ 5 :** బాబు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక విప్లవానికి చేసిన కృషి ఎనలేనిది అని,కలెక్టర్ హనుమంతరావు కొనియాడారు. శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ,ఆధ్వర్యంలో 118 వ జయంతి వేడుకలలో పాల్గొన్నారు. భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి వివిధ ప్రజాసంఘాల నాయకులతో కలిసి ,జ్యోతిని వెలిగించి ప్రసంగించారు.సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడి జీవితం ,ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని కలెక్టర్ అన్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడని అన్నారు.1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, దేశ మాజీ ఉప ప్రధానిగా ,కార్మిక , వ్యవసాయ , రక్షణ శాఖలకు మంత్రి పదవులతో పాటు వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధి సంపద పెంచిన ఘనత సాధించిన వారు గా పేర్కొన్నారు.రక్షణ మంత్రిగా ఇండో-పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. విద్యార్థులు ఆయన ఆదర్శంగా తీసుకొని తరతరాలుగా మార్చేది చదువు ఒక్కటే కావున కష్టపడి చదువుకొని సమాజంలో ముందు ఉండాలని , భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు. పట్టణంలోని మిగిలి ఉన్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేసుకొని ప్రారంభించుకొని విద్యార్థులు చదువుకోవడానికి ఒక మంచి అవకాశం ఉందని అన్నారు.నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం యువకుల కోసం రాజీవ్ యువ వికాసం ప్రవేశపెట్టినందున ఈనెల 14 వ తేదీ వరకు గడువు ఉన్నందున ప్రతి ఒక నిరుపేద కుటుంబాలు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే రాయితీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎస్సీ కులాల సంక్షేమ, అభివృద్ధి శాఖ అధికారి వసంత కుమారి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం,మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ , ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరాలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

### మిషన్ భగీరథ వాటర్ మెన్‌లకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హెచ్చరిక.
### వాటర్ మెన్ ల కారణంగా ఇబ్బందులు ఉంటే తన క్యాంపు కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించిన ఎమ్మెల్యే.



**జడ్చర్ల, ఏప్రిల్ 05 :** మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేసే విషయంలో నిర్లక్ష్యం వహించే వాటర్ మెన్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హెచ్చరించారు. గతంలో కూడా హెచ్చరికలు చేసినా తమ వైఖరిని మార్చుకోని వాటర్ మెన్ లను విధుల నుండి తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమించడానికి కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు.ప్రస్తుతం వేసవి కాలంలో ఎండలు ముదురుతున్న నేపథ్యంలో త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూసుకోవల్సిన బాధ్యత మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది పైనే ఉందని చెప్పారు. ఈ విషయంగా శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మిషన్ భగీరథ వాటర్ మెన్ ల పనితీరుపై తమకు ఇప్పటికే అనేక ఫిర్యాదులు అందాయని తెలిపారు. కొంతమంది వాటర్ మెన్ లు సకాలంలో నీటిని విడుదల చేయకపోవడం, నిర్ణీత వేళలలో తగినంత సమయం నీటి సరఫరా చేయకపోవడం వల్ల పలు గ్రామాలలో ప్రజలు త్రాగునీటి కి ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. పరిశ్రమలు ఉన్న ప్రాంతాలలో ప్రజలకు తక్కువ నీటిని సరఫరా చేసి తమకు కావాల్సిన పరిశ్రమలకు ఎక్కువ నీటిని పంపిణీ చేస్తున్నట్లు కూడా ఫిర్యాదులు అందాయన్నారు.ప్రత్యేకించి బాలానగర్, జడ్చర్ల మండలాల్లో వాటర్ మెన్ లపై ఇలాంటి ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వాటర్ మెన్ లను ఉద్యోగాల నుంచి తొలగించే అవకాశం ఉన్నా మానవతా దృక్పథంతో తాము ఆ పని చేయలేదన్నారు. అయితే ప్రస్తుతం వేసవిలో ఎండలు ముదురుతున్న నేపథ్యంలో వాటర్ మెన్ ల కారణంగా ప్రజలు నీళ్ల కోసం ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తే మాత్రం తాను సహించేది లేదని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. ఇకనైనా వాటర్ మెన్ లు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ నిర్ణీత వేళలలో నీటిని సరఫరా చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. కాగా మిషన్ భగీరథ వాటర్ మెన్ ల కారణంగా ఎక్కడైనా నీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడి నీళ్ల కోసం ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు ఉంటే ప్రజలు జడ్చర్ల లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని అనిరుధ్ రెడ్డి ప్రజలకు సూచించారు. మిషన్ భగీరథ అధికారులు కూడా నీటి సరఫరాను, వాటర్ మెన్ ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే కోరారు.

## సమతా వాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జన్మదిన వేడుకలు



**కొత్తగూడ తెలంగాణ సేన :** భారత మాజీ ఉప ప్రధాని బడుగు బలహీన వర్గాల నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నాయకులు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ చింత అనిల్ మాదిగ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కొత్తగూడెం మండల కేంద్రంలో నిర్వహించారు.మానుకోట జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య మాదిగ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ పేరొందిన స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయవేత్త. బీహార్ లో ని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడు. అతను బబూజీ గా ప్రసిద్ధుడు భారత పార్లమెంట్లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడు 1935 లో అంటరాని వారికి సమనత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిఫెస్ట్ క్లాసెస్ లీగ్ స్థాపించడం లో అతని కీలకపాత్ర పోషించాడు 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారు.స్వాతంత్రం అనంతరం జాతీయ నిర్మాణంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారిది చెరగని ముద్ర రాజ్యాంగ ప్రాణదాత ల్లో ఒకరు ఆయన రాజ్యాంగంలో సామాజిక న్యాయం అనే అంశాన్ని ముఖ్యమైన ఆదర్శా ల్లో ఒకటిగా చేర్చేందుకు గట్టిగా కృషి చేశారు ఆయన సేవలను గుర్తించిన ప్రజలు ఆయనను అభిమానంతో బబూజి అంటూ పిలిచేవారు.స్వతంత్రం సిద్ధించక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా దేశ నిర్మాణ కార్యాన్ని మొదలుపెట్టాక అభివృద్ధికి సంబంధించి ఆనాడు దేశం ముందు ఎన్నో సవాలు నిలిచాయి.నూతన చర్యలు దృఢమైన విధానాల రూపకల్పన దేశానికి అవసరమయ్యాయి ఎప్పటిలాగే జాతి బబూజీ లోని పార్లమెంటేరియన్ వైపు చూసింది సున్నితమైన క్లిష్టమైన సమయంలో దేశం ముందు ఉన్న సవాళ్లను ఎదుర్కునేందుకు ఆయన పలు కీలకమైన మంత్రి పదవులు నిర్మించాల్సి వచ్చింది. అప్పుడప్పుడే సొంతంగా నడక నేర్చుకుంటున్న దేశంలో ప్రజల సంక్షోభ సమయంలో ప్రభుత్వం నుంచి సహాయం కోసం పథకాల కోసం ఎదురు చూస్తూ ఉండేవారు అలాంటి క్లిష్ట మైన సమయంలో బబూజీ తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారు. ఆయన కార్య దక్ష దీక్షతలకు నాటి రాజనీతిజ్ఞులు సైతం నివ్వరపోయారు.అంతేకాకుండా మొరార్జీ దేశాయి నేతృత్వంలో ఏర్పడిన జనతా ప్రభుత్వంలో 1979 జనవరి 24 నుండి 1979 జులై 28 వరకు రక్షణ శాఖ మంత్రి తో పాటు ఉప ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూనేం సందీప్, ఈసం రామస్వామి పి వై ఎల్ మండల అధ్యక్షుడు, ఈసం నరేష్, వి హెచ్ పిఎస్ జిల్లా నాయకులు మైస సమ్మయ్య, బేడ బుడగ జంగం నాయకులు బిక్షపతి, రామచందర్, మచ్చ సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన దళిత ప్రజా సంఘాల జేఏసీ




**నర్సంపేట తెలంగాణ సేన న్యూస్ :** అణగారిన ప్రజల హక్కుల కోసం పోరాడిన యోధుడు డాక్టర్ జగజీవన్ రామ్ శనివారం రోజున నర్సంపేట టౌన్ దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక పాత ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ముందు భారత మాజీ ఉప ప్రధాని. దళిత వర్గాల ఆశాజ్యోతి. సమతవాది. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ దళిత ప్రజా సంఘాల కో కన్వీనర్ వహించగా ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ జనగాం కుమార్ ప్రజాసంఘాల నాయకులు అందె రవి దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ దళిత రత్న గుంటి వీర ప్రకాష్ దళిత ప్రజాసంఘాల జేఏసీ కో కన్వీనర్ తడుగుల విజయ్ జయంతి ఉత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని. దళిత వర్గాల ఆశాజ్యోతి. సమతా వాది. డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత నేత బీహార్ లో ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న జగ్జీవన్ రామ్ జన్మించారు. ఆయన జన్మదినాన్ని భారతదేశమంతటా -సమత దివాస్ గా జరుపుకుంటారు ఒక వర్గంపై జరుగుతున్న సామాజిక బహిష్కరణకు వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి ఆయన ప్రేరణ వచ్చింది అప్పుడు ఆయన అనగారిన ప్రజల హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించారు.బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జగ్జీవన్ రావు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశానికి తొలి కార్మిక శాఖ మంత్రిగా మరియు రైల్వే రవాణా ఆహార వ్యవసాయ రక్షణ వంటి కీలక శాఖలో కేంద్ర మంత్రిగా కొనసాగారు.జనతా పార్టీ ప్రభుత్వం లో 1977 నుంచి 1979 వరకు భారతదేశ ఉప ప్రధానిగా పనిచేశారు. సత్యాగ్రహం. ఇండియా వంటి ఉద్యమాలలో. గాంధీజీ వెంట నడిచారు తన 78 వేట కన్నుమూశారు. అనుసరించిన ఆదర్శాలు ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. నేటి తరానికి జగ్జీవన్ రామ్ జీవితమే ఆదర్శం ఆయన బాటలో యువత ప్రయాణించాలి.జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు బోయిని నారాయణ ఉపాధ్యాయ సంఘ నాయకులు సాంబయ్య ప్రభుత్వ ఉపాధ్యాయులు గిరిగాని శ్రీనివాస్ కుల పెద్దలు మాదాసి సదానంద కరుణాకర్ నవీన్ రాజు మాల మహానాడు నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 12వ నిరాహార దీక్షలు



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** దీక్షకి.సభాధ్యక్షులుగా. కమిటీనగరఅధ్యక్షులు లిజలగం రమేష్%ణదీణూా% జిల్లా అధ్యక్షులు నిర్వహించగా ముఖ్య అతిధులుగా కామ్రేడ్ పైడి అఖిలభారత కార్మిక సంఘాల సమైక్య న్యూ జిల్లా బాధ్యుడు దళితరత్న కల్లేపల్లిప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ ప్రతినిధి వరంగల్ జిల్లా అధ్యక్షుడులిఅందే రవి%ణదీణూా% ప్రజా దండోరా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు. దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు తడుగుల విజయ్ మాదిగ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ నగరంలోని.గరీబస్తీ ప్రజలు బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిగా ఉద్యమించాలి.మా పార్టీ అఖిలభారత కార్మిక సంఘాల సమైక్య న్యూ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది. గుడిసె వాసు ల పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొంటాం అని పిలుపునిచ్చారు.నిలువ నీడలేని గుడిసె వాసులకు కరెంటు సౌకర్యం కల్పించాలి.గుడిసెలు కులి పట్టాలుఇచ్చికాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలి.నర్సంపేట పట్టణంలో నిలువ.నీడలేని వందలాదిమంది పేదలు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివాసాలు ఏర్పరచుకొని నాలుగు సంవత్సరాలుగా కావస్తుంది. లి కాలనీలో కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే గుర్తించి కాలనీకి సౌకర్యం కల్పించారు. కరెంటు మంచినీళ్ల రోడ్లు డ్రైనేజీ తదితర తదితర సౌకర్యాలు కల్పించకపోవడం అన్యాయం అన్నారు.గుడిసె వాసుల పోరాటానికి మా పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది. ప్రత్యక్ష పోరాటాల్లో అండగా ఉండి పోరాటం చేస్తాం అని అన్నారు అంబేద్కర్ నగరంలోని గరీబ్ బస్తి లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వ భూములు రక్షించి పేదలస్వాధీనంలోనిప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేకపోతే పేదల పోరాటాలు రాజకీయాలకతీతంగా ఉధృతం అవుతాయని తెలిపారు. వరంగల్ రోడ్ లోని 813 సర్వేనెంబర్ పట్టణ శివారులో గత నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పడిన అంబేద్కర్ నగర గరీబస్తికాలనీవాసులకు తక్షణమే ఇంటి నెంబర్లు కేటాయించి కరెంటు వీధిలైట్లు త్రాగునీటి సౌకర్యం రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ దీక్షల్లో కూర్చున్న రాంజీ స్వామి మల్లయ్య వేణు సారమ్మ సరోజన స్వరూప జయ శారద శ్రీకాంత్ చారి సుధాకరఉప్పున్నరాములు సమ్మక్కసరస్వతి సుధారాణి స్వరూప నిర్మల వనజ నాగలక్ష్మి రాజమణి చక్రపాణి వేణు సుధాకర్ శ్రీకాంత్ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు ప్రారంభం ఇంకెప్పుడు



**ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 05 తెలంగాణ సేన :** ఆదిలాబాద్ జిల్లాలో జొన్న పంట సాగువిస్తీర్ణం ఏడాదికేడాది పెరుగువస్తుంది. గత సంవత్సరం పోల్చుకుంటే జొన్న పంట సాగువిస్తీర్ణం 71వేల 300 ఎకరాలలో పంట పండిస్తే ఈ సంవత్సరం 79 వేల ఎకరాల వరకు జొన్న పంట సాగు చేస్తున్నట్లు వ్యవసాయశాఖ ఇచ్చిన రిఫోర్ట్ ఆధారంగానే , అతి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వస్తుందని ఒక ఎకరాకి 15 క్వింటాల్ నుండి 20 క్వింటాల్ వరకు దిగుబడి వస్తుందని ఆయన అన్నారు.ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుండడంతో గత నాలుగు సంవత్సరాల నుండి రైతులు జె యాసంగిలో జొన్నపంట సాగుకు మొగ్గుచూపుతున్నారని రైతులు పండించిన జొన్న పంటని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేపట్టాలని సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియపరచడం జరిగింది.ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలో జొన్న పంట దాదాపుగా హార్వెస్టర్ల సహాయంతో జొన్న పంట తీయడం 70 శాతం వరకు కోతలు కోశారని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో రైతులు పండించిన పంట నిల్వకు ఇండ్ల ఎదుట, పంట చెండ్లలో, ఖాళీగా ఉన్న స్థలములో నిల్వ చేస్తున్నారని మరి కొందరికీ స్థలం లేకపోవడంతో ఇండ్లను షెడ్లను అద్దెకు తీసుకొని పంట నిల్వ చేస్తుంటే, మరికొంతమంది రైతులు ఆర్థిక ఇబ్బందులు ఇతర కారణాలతో ప్రయివేటు వ్యాపారులకు అతి తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని ఒక క్వింటాల్ కి 500 నుండి 600 రూపాయల వరకు నష్టపోతున్నారని సంగెపు బొర్రన్న అన్నారు. గత రెండు మూడు రోజుల క్రితం వర్షం పడడంతో జొన్న పంట కొంతవరకు తడిసిపోయింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి త్వరగా జొన్న పంట కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను. ఇందులో పాల్గొన్న రైతులు నాగోరావ్, విట్టల్, రవీందర్, భీంరావు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.సంగెపు బొర్రన్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు ఆదిలాబాద్.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 06 - 04 - 2025

# ఈ సమస్యలు ఉన్నవారు ఖర్జూర పండ్లు తినకూడదు..!



ఆరోగ్య నిపుణుల ప్రకారం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే అలాంటి పరిస్థితిలో ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోకుండా ఖర్జూరాన్ని మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. ఖర్జూరం తినడం వల్ల ఆరోగ్యానికి సంబంధించిన అనేక తీవ్రమైన సమస్యలు తొలగిపోతాయి. అందుకే ఆరోగ్య నిపుణులు ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో ఖర్జూరాన్ని చేర్చుకోవాలని సలహా ఇస్తారు. నిపుణుల ప్రకారం.. సరైన మోతాదులో సరైన విధానంలో ఈ డ్రై ఫ్రూట్‌ను ఆహార ప్రణాళికలో చేర్చుకుంటే మొత్తం ఆరోగ్యం చాలా వరకు మెరుగుపడుతుంది. అయితే, ఖర్జూరం తినడం వల్ల కొందరి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం కూడా పడవచ్చు. అందువల్ల కొన్ని సందర్భాల్లో ఈ వారు ఖర్జూరాన్ని ఆహారంలో తీసుకోకుండా ఉండాలి. ఆరోగ్య నిపుణుల ప్రకారం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే అలాంటి పరిస్థితిలో ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోకుండా ఖర్జూరాన్ని మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. అలాగే, అధిక మోతాదులో ఖర్జూరం తీసుకోవడం వల్ల మీ బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ఊబకాయం నుండి విముక్తి పొందాలనుకుంటే ఖర్జూరం తినడం మానుకోవడం మంచిది. డయేరియా సమస్యతో బాధపడుతున్న రోగులు కూడా ఈ డ్రై ఫ్రూట్‌ను తినకుండా ఉండాలి. ఖర్జూరంలో ఉండే కొన్ని పదార్థాలు డయేరియా సమస్యను మరింత పెంచే పని చేస్తాయి. అంతేకాకుండా అధిక మోతాదులో ఖర్జూరం తినడం వల్ల మలబద్ధకం సమస్య కూడా పెరగవచ్చు. గర్భం దాల్చిన సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఇలాంటి పరిస్థితిలో గర్భిణీ స్త్రీలు కూడా ఎక్కువగా ఖర్జూరం తినకూడదు. వైద్యుడి సలహా లేకుండా ఈ డ్రై ఫ్రూట్‌ను తినకపోవడమే మంచిది. అంతేకాకుండా ఖర్జూరం తినడం వల్ల అలర్జీ ఉంటే ఈ డ్రై ఫ్రూట్‌ను మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. ఖర్జూరం తినడం వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అలాగే కొన్ని పరిస్థితుల్లో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. దీన్ని సమతుల్యంగా తీసుకుంటే శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఖర్జూరం తినడం

## నాటి ఆంధ్ర పాలకుల బాటలో నడుస్తున్న నేటి తెలంగాణ పాలకులు

**యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్న విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న అణిచివేత చర్యలను వెంటనే నిలిపివేయాలి**



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూములు పరిరక్షించాలంటూ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్, డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాగ్లింగంపల్లిలోని సుందరయ్య కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జస్టిస్ చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, ప్రొఫెసర్ మారేడు వెంకట్ దాస్, డేటా ప్రెసిడెంట్ మహమ్మద్ మొయినుద్దీన్, డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ స్టేట్ కన్వీనర్ కామగోని శ్రవణ్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్ లు ఈ సందర్భంగా మాట్లాడారు. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో 369 మంది విద్యార్థుల త్యాగ ఫలితంగా ఏర్పడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఆనాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం 2324 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించింది. పార్లమెంట్ చట్టం ప్రకారం అప్పటి రాష్ట్రపతి ఉత్తరువులో భాగంగా ఏర్పడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిన 2324 ఎకరాల భూమిని కేవలం విద్యారంగ అభివృద్ధికి మాత్రమే ఉపయోగించాలని, ఇతరత్రా ఉపయోగించడానికి వీలులేదని పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ గతంలో హైదరాబాద్ పట్టణానికి దూరంగా ఉన్నది. కానీ కాలం గడిచిన కొలది అది పట్టణ కేంద్రానికి మధ్యలోకి వచ్చింది. దానితో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై ప్రైవేటు పెట్టుబడిదారుల కన్ను పడింది. అంతేకాకుండా నాటి ఆంధ్ర పాలకులు తెలంగాణ ప్రాంతంపై కొనసాగించిన వివక్ష,అణిచివేత చర్యల ఫలితంగా %ఎజఖ% భూములు రకరకాల కంపెనీలు, సంస్థలకు అప్పనంగా అప్పగించబడ్డాయి. 2004 సంవత్సరంలో చంద్రబాబు ప్రభుత్వం %ఎజఖ% కు చెందిన 400 ఎకరాల భూమిని %×వీ+% భారత అనే ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి కేటాయిస్తూ చేసుకున్న ఒప్పందాన్ని 2006 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసింది. ఆ ప్రైవేట్ సంస్థ ప్రభుత్వ నిర్ణయంపై హైకోర్టు, సుప్రీంకోర్టులలో సవాల్ చేసింది. పై రెండు ఉన్నత న్యాయస్థానాలు ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ 2024 సంవత్సరంలో తీర్పునిచ్చాయి. తదనంతరం అట్టి కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని %ఎజఖ% కు అప్పగించాల్సిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంచె చేను మేసినట్లుగా యూనివర్సిటీ భూములను %ట+××జ% కి అప్పగించి %×ు% పరిశ్రమలను అభివృద్ధి చేస్తామని బుకాయిస్తున్నది. విద్యారంగ అభివృద్ధి కోసం, భవిష్యత్ తరాల అవసరం కోసం యూనివర్సిటీ భూములను కాపాడవలసిన బాధ్యత కలిగిన ప్రభుత్వమే నేడు అందుకు విరుద్ధంగా ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పడానికి పూనుకోవడం అన్యాయం, అక్రమం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం యొక్క కపట నాటకాన్ని, మోసాన్ని బట్టబయలు చేసిన యూనివర్సిటీ విద్యార్థులపై అణిచివేత చర్యలకు పూనుకోవడాన్ని తెలంగాణ సమాజం సహించదు. నాటి ఆంధ్రపాలకుల బాటలోనే నడుస్తున్న నేటి తెలంగాణ పాలకుల ఎత్తులను జిత్తులను తెలంగాణ ప్రజలు చిత్తు చేస్తారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అట్టి 400 ఎకరాల యూనివర్సిటీ భూములను వెంటనే తిరిగి యూనివర్సిటీకి అప్పగించాలని, అదేవిధంగా 1975 సంవత్సరంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం కు కేటాయించిన 2324 ఎకరాల భూమిని సర్వే చేసి యూనివర్సిటీ పేరుమీద రిజిస్ట్రేషన్ చేసి హక్కులు దాఖలు పరచాలని డిమాండ్ చేయవలసిన అవసరం ఉంది. అంతే కాకుండా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రక్షించుకోవడానికి ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, బుద్ధి జీవులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, సామాజిక ప్రజా సంఘాలు, మహిళ సంఘాలు పెద్ద ఎత్తున కదిలి సంఘటిత పోరాటం చేయవలసిన అవసరం ఉంది. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పోరాటానికి సంఘీభావము మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉంది అని తెలిపారు.

## దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** డిబిఆర్పి ఆద్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ఈ సంధర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు సామాజిక సమానత్వం, అస్పృశ్యత నిర్మూలన కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తుంది. అని కొనియాడారు.

## బాసరలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**తెలంగాణ సేన న్యూస్ : నిర్మల్ జిల్లా :** బాసర మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన స్థానిక ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ . 117 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త బాబు జగ్జీవన్ రామ్ గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు సంఘ సంస్కర్త సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత బాబు జగ్జీవన్ రామ్ అని కొనేడారు .జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని మాట్లాడుతూ.. బీహార్లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో 40 ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 117వ జయంతి వేడుకలు బాసరలో ఘనంగా జరిగాయి. బిజెపి కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని పలువురు నాయకులు కొనియాడారు. అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని వెల్లడించారు. జగ్జీవన్?రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు: దేశ రక్షణ మంత్రిగా బాబూ జగ్జీవన్ రాం వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని పవర్ రామారావు పటేల్ గుర్తు చేశారు. బాసరలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకల్లో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. ఆయన జీవితమంతా దేశం కోసం త్యాగం చేసి, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. బాసర మండల అధ్యక్షుడు పుట్నాల సాయినాథ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు ఈఎక్స్ జెడ్పిటిసి రమేష్. మాజీ సర్పంచ్ సతీష్ రావు. సిహెచ్ సాయినాథ్ .బిదూర్ రమేష్. శ్రీను. మాజీ జెడ్పిటిసి పోగుల రాజేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగదీష్ గారి జన్మదిన వేడుకలు



నల్గొండ జిల్లా మునుగోడు మండలంలోని పులుపలుపుల గ్రామంలో జగదీష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తన పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, స్నేహితులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బీర్లను కలిసిన టిజీ ఆర్ఎస్ ఏ అధ్యక్షులు కొండం వెంకట్ రెడ్డి





**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 5 :** ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ను తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్నూతన జిల్లా కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు . జిల్లా అధ్యక్షులు కొండం వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి పల్లవి, కార్యదర్శి వి జయలక్ష్మి, గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్ రావు, ఉపాధ్యక్షులు సునీల్ కుమార్, సైదా సాహెబ్, సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లోకేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

## రాంపూర్ లో సన్న బియ్యం పంపిణీ పై లబ్ధిదారుల సంబురం



**కొత్తగూడ తెలంగాణ సేన :** పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న సంకల్పానికి నీరాజనం బియ్యం క్వాలిటీ బాగుందని ఇలాంటి బియ్యం ఊహించలేదని సంతోషం ఒక్క కుటుంబానికి ప్రతినెల రూపాయలు 1200, ఏటా రూ.. 14,400 దాకా మిగులు అన్న బియ్యంతో రాష్ట్ర ప్రజలకు మొత్తం 10,000 కోట్ల పైగా ఆదా సన్న బియ్యం పంపిణీతో రాష్ట్రవ్యాప్తంగా వెల్లి విరుస్తున్న ఆనందం ములుగు అసెంబ్లీ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం జంగవానిగూడెం గ్రామపంచాయతీ ( రాంపూర్ ) లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు అర్హులైన వారందరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాగానే నిరుపేదలకు శ్రీమంతులు తినే సన్న బియ్యం తెలంగాణ రాష్ట్ర ప్రజలు కడుపునిండా ఆరోగ్యకరంగా సన్న బియ్యం తినాలని సంకల్పంతో సన్న బియ్యం అధికారికంగా ప్రజలకు అందిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర గౌర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ కేబినెట్ మంత్రివర్గం మరియు ఎమ్మెల్యేలకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి క్లస్టర్ దారం భూపాల్.ఇర్ప సారంగపాణి గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నూరి మహేందర్ బ్లాక్ కమిటీ నాయకులు.గొంది రాజు మండల యూత్ ప్రధాన కార్యదర్శి పార్టీ ఎన్ రోలర్. డీలర్ యాక రాణి, ఈసం స్వామి మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ చారి పార్టీ ఎన్ రోలర్ డి మహేందర్ సాంబయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడు నాయిని యాదగిరి



**తెలంగాణ సేన :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని, ఉప ప్రధానిగా భారతదేశానికి విశేష సేవలు అందించిన మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పల ప్రవీణ్, ఫారుక్ జానీ,తిరుపతి, ఆంజనేయులు గౌడ్, సమీర్, ఇర్షాద్, నరసింహ, దాసు,రాజు గౌడ్,శ్రవణ్ రావు,మహేశ్వర్, మీర్జా జమీర్ బేగ్, షేర్ల భాస్కర్,రాజు,నరేష్, శ్రవణ్ కుమార్ మోచే ప్రభాకర్, మైస నాగరాజు, మైస ఎల్లం, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లిలో బాబు జగ్జీవన్ రావు కు ఘన నివాళి



**మేడ్చల్, తెలంగాణ సేన న్యూస్ :** చర్లపల్లిలోని అంబేద్కర్ నగర్లో బేడ బుడగ జంగం సంగంఆధ్వర్యంలో పుర్వపు భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా జరిపారు పర్వతం అబ్బాయి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కడ మంచి నరేందర్. కొండపల్లి నరసింహులు .కడమంచి రఘుపతి .ఎడవెల్లి నవీన్. ఎడవెల్లి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పూర్వపు భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలను వాళ్లు స్మరించుకున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 06 - 04 - 2025

## భారతీయులకు థాయ్‌లాండ్ గుడ్‌న్యూస్ పర్యాటకులకు మరికొద్దిరోజులు వీసా ఫ్రీ ఎంట్రీ



భారతీయ పర్యాటకులకు థాయ్‌లాండ్ శుభవార్త చెప్పింది. ఆ దేశంలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు కీలక నిర్ణయాన్ని తీసుకున్నది. ప్రభుత్వం వీసా ఫ్రీ ఎంట్రీ గడువును పొడిగించింది. భారతీయులకు మాత్రమే వీసా ఫ్రీ ఎంట్రీ పాలసీని నిరవధికంగా పొడిగించింది. గతంలో నవంబర్ 11 వరకు వీసా ఫ్రీ ఎంట్రీ గడువు ఇచ్చింది. ప్రస్తుతం మరో రెండునెలలు పొడిగించింది. దాంతో మరో రెండునెలల పాటు థాయ్‌లాండ్‌లోనే వీసా లేకుండా ఉండొచ్చు. టూరిజం అథారిటీ ఆఫ్ థాయ్‌లాండ్ జారీ చేసిన అడ్వైజరీ ప్రకారం.. భారతీయ పౌరులు వీసా లేకుండా 60 రోజుల పాటు థాయ్‌లాండ్‌లో ఉండవచ్చని పేర్కొంది. భారతీయ పౌరులు ఇంతకంటే ఎక్కువ సమయం ఉండాలనుకుంటే ఇమ్మిగ్రేషన్ కార్యాలయానికి వెళ్లి మరో 30 రోజుల గడువును పొడిగించు కోవచ్చని పేర్కొంది. ఇక థాయ్‌లాండ్‌లో ప్రముఖ బీచ్‌లు ఉన్నాయి. ఫై ఫై ఐలాండ్, ఫుకెట్, క్రాబీ, కోరల్ ఐలాండ్, పట్టాయా బీచ్‌లకు ప్రసిద్ధి. ఈ బీచ్‌లలో ఎంజాయ్ చేయొచ్చు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుంచి లక్షలాది మంది పర్యాటకులు ఈ బీచ్‌లకు వస్తుంటారు. అదే సమయంలో సన్‌సెట్ సైతం అద్భుతంగా ఉంటుంది. థాయ్‌లాండ్ బీచ్‌లతో పాటు చారిత్రక ఆలయాలు సైతం ఉన్నాయి. వాస్తు నిర్మాణాలకు ప్రసిద్ధి చెందిన అనేక దేవాలయాలు ఉన్నాయి. ఇందులో పట్టాయాలో ఉన్న 'సెంచరీ ఆఫ్ ట్రూత్', 'అయుతయ', 'వైట్ టెంపుల్', 'ది గ్రాండ్ ప్లేస్' ఉన్నాయి.

## బాగా అతిగా ఆహారం తిన్నారా ఇలా చేస్తే సులభంగా జీర్ణమవుతుంది



పండుగలు లేదా ఇతర శుభ కార్యాల సమయంలో, బయట రెస్టారెంట్లలో తిన్నప్పుడు కాస్త ఆహారాన్ని ఎక్కువగానే తింటుంటారు. దీంతో పొట్ట చాలా హెవీ అవుతుంది. ఇది సహజమే అయితే ఇలా తిన్నప్పుడు తిన్న ఆహారం జీర్ణం అయ్యేందుకు కాస్త సమయం ఎక్కువగానే పడుతుంది. బాగా హెవీగా మీల్స్ చేసినప్పుడు ఆయాసం కూడా వస్తుంది. అయితే ఇలాంటి సందర్భాల్లో పలు చిట్కాలను పాటించడం వల్ల మీ జీర్ణశక్తిని పెంచుకోవచ్చు. దీంతో తిన్న ఆహారం త్వరగా, సులభంగా జీర్ణమవుతుంది.

**వాకింగ్ చేయాలి..**

బాగా అతిగా ఆహారం తీసుకున్న తరువాత 10 నిమిషాలు గ్యాప్ ఇచ్చి నెమ్మదిగా కాసేపు వాకింగ్ చేయాలి. దీంతో పొట్టలో ఉండే అసౌకర్యం పోతుంది. గ్యాస్, అసిడిటీ రావు. అజీర్తి ఉండదు. ఆహారం త్వరగా జీర్ణం అయ్యేందుకు ఈ వాకింగ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. దీన్ని ఎప్పుడంటే అప్పుడు చేయవచ్చు. కానీ మరీ వేగంగా నడవకూడదు. ఒక మోస్తరు నడక చాలు. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి.

**గోరు వెచ్చని నీరు..**

బాగా అతిగా భోజనం చేసిన అనంతరం ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగాలి. దీని వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. అలాగే హెర్బల్ టీ లను కూడా తాగవచ్చు. ముఖ్యంగా అల్లం, పెప్పర్‌మింట్, కమోమిల్ వంటి హెర్బల్ టీలను సేవిస్తుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. దీంతో గ్యాస్ కూడా ఉండదు. ఇక చాలా మంది అతిగా ఆహారం తినప్పుడు శీతల పానీయాలను సేవిస్తుంటారు. ఇలా చేయడం మంచిది కాదు. చల్లని పానీయాల వల్ల జీర్ణక్రియ మరింత ఆలస్యం అవుతుంది. దీంతో గ్యాస్ సమస్యలు వస్తాయి. కనుక అతిగా ఆహారం తింటే వేడి పానీయాలనే తాగాల్సి ఉంటుంది.

**మైండ్ రిలాక్స్..**

ఎక్కువ ఆహారం తిన్నప్పుడు సహజంగానే మనం టెన్షన్‌కు గురవుతాం. దీని వల్ల కూడా జీర్ణక్రియపై ప్రభావం పడుతుంది. దీంతో గ్యాస్ వస్తుంది. అలాంటప్పుడు మైండ్‌ను రిలాక్స్‌డ్‌గా ఉంచుకోవాలి. ఒత్తిడి లేకుండా ధ్యానం చేయాలి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. ఫలితంగా జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడదు. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. భోజనం చేసిన అనంతరం కొన్ని సోంపు గింజలను నోట్లో వేసుకుని నమిలి తినడం వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. సోంపు గింజలు జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. అజీర్తి నుంచి బయట పడేలా చేస్తాయి. గ్యాస్‌ను తగ్గిస్తాయి. దీంతో జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**వెల్లకిలా పడుకోవడం..**

అతిగా ఆహారం తిన్న తరువాత కొందరు ఆయాసం తట్టుకోలేక బెడ్‌పై వెల్లకిలా పడుకుంటారు. ఇలా అసలు చేయకూడదు. ఇలా చేయడం వల్ల గ్యాస్ పైకి వస్తుంది. దీంతో సమస్యలు మరింత పెరుగుతాయి. కనుక బాగా ఆహారం తిన్నాక వీలున్నంత సేపు కూర్చుని ఉండాలి. లేదా వాకింగ్ చేయాలి. దీంతో జీర్ణ సమస్యలు ఏర్పడకుండా చూసుకోవచ్చు. భోజనం చేసిన అనంతరం వేసే యోగాసనం ఒకటి ఉంది. అదే వజ్రాసనం. దీన్ని భోజనం చేశాక వేయవచ్చు. ఈ ఆసనాన్ని వేయడం వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. గ్యాస్ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి.

## ఈ అలవాట్లు మీకు ఉన్నాయా అయితే మీ జీర్ణవ్యవస్థ పని అయిపోయినట్లే



చాలా మందికి జీర్ణ సమస్యలు అయితే వస్తుంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. మనం పాటించే జీవన విధానంతోపాటు తీసుకునే ఆహారం, ఇతర అంశాలు కూడా మన జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపిస్తాయి. అయితే కొన్ని రకాల అలవాట్ల వల్ల మాత్రం మన జీర్ణవ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. వాటిని పాటించడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. మంచి అలవాట్లో జీర్ణవ్యవస్థ ఆరోగ్యం బాగుపడుతుంది. కానీ చెడు అలవాట్లు ఉంటే మాత్రం జీర్ణ వ్యవస్థ పని అయిపోయినట్లే అని వైద్యులు చెబుతున్నారు. ఈ అలవాట్లు గనక మీకు ఉన్నాయో లేదో ఒకసారి చెక్ చేసుకోండి.

**సమయానికి భోజనం చేయాలి..**

రోజూ ఉదయం, మధ్యాహ్నం, రాత్రి 3 పూటలా ఒకే సమయానికి భోజనం చేయాలి. అది కూడా త్వరగా భోజనం చేయాలి. రోజూ ఇష్టం వచ్చిన సమయానికి ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు గాడి తప్పుతుంది. దీంతో జీర్ణ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా గ్యాస్, అజీర్ణం, మలబద్దకం, కడుపు నొప్పి వస్తాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం అస్తవ్యస్తంగా మారుతుంది. కనుక రోజూ ఒకే సమయానికి, అది కూడా త్వరగా తినడం అలవాటు చేసుకోండి. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఇక రోజూ ఆరోగ్యకరమైన ఆహారాలనే తినండి. చాలా మంది జంక్ ఫుడ్, నూనె పదార్థాలను అధికంగా తింటుంటారు. వీటి వల్ల కూడా జీర్ణ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. కనుక ఈ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాలను తినాల్సి ఉంటుంది.

**నిద్ర..**

చాలా మంది అన్ని అలవాట్లను సరిగ్గానే పాటిస్తుంటారు. కానీ నిద్ర విషయంలో మాత్రం తప్పు చేస్తుంటారు. రాత్రి చాలా ఆలస్యంగా నిద్రపోతుంటారు. ఉదయం కూడా నిద్ర ఆలస్యంగా లేస్తుంటారు. ఇలా జరుగుతుండడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. అజీర్తి సమస్య వస్తుంది. అలాగే జీవ గడియారం సక్రమంగా ఉండదు. కనుక జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే త్వరగా నిద్రపోయి త్వరగా నిద్రలేవాలి. అలాగే అతిగా కూడా నిద్రించకూడదు. రోజుకు తగినన్ని గంటలపాటు నిద్రించడం వల్ల జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

**ఆహారం మానేయడం..**

కొందరు ఆహారాలను సరిగ్గా తీసుకోరు. ఉదయం, మధ్యాహ్నం లేదా రాత్రి భోజనం మానేస్తుంటారు. లేదా ఆలస్యంగా తింటుంటారు. అస్తవ్యస్తమైన ఆహార నియమాలను కలిగి ఉంటారు. ఇలా కలిగి ఉండడం కూడా మంచిది కాదు. దీంతో కూడా జీర్ణ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. కనుక సమయానికి భోజనం చేయాలి. అలాగే భోజనం మానేయకూడదు. దీని వల్ల బరువు పెరుగుతారు తప్ప తగ్గరు. బరువు పెరుగుతామన్న భయం ఉంటే ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇవి బరువును తగ్గించేందుకు సహాయం చేస్తాయి.

**బ్రేక్‌ఫాస్ట్ తప్పనిసరి..**

చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను మానేసి నేరుగా మధ్యాహ్నం లంచ్ చేస్తుంటారు. ఇలా అస్సలు చేయకూడదు. ఎందుకంటే ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మానేసే వారు రోజులో మిగిలిన సమయంలో భోజనం అధికంగా తింటారని సైంటిస్టులు చెబుతున్నారు. కనుక ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను ఎక్కువగానే తీసుకోవాలి. అందులో ప్రోటీన్లు, కొవ్వులు, కార్బొహైడ్రేట్లు ఎక్కువగా ఉంటే మంచిది. ఇక మధ్యాహ్నం ఒక మోస్తరుగా భోజనం చేయాలి. రాత్రి ఎంత తక్కువ తింటే అంత మంచిది. అంతే కానీ ఏ పూట కూడా భోజనం మానేయకూడదు. ఇది జీర్ణ సమస్యలను కలగజేస్తుంది. జీర్ణ వ్యవస్థకు చేటు చేస్తుంది. ఇలా కొన్ని అలవాట్లలో మార్పులు చేసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# కాంగ్రెస్‌కు నాయకుల కొరత




కేంద్రంలో అధికారంలోకి రావడమే పరమావధిగా భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ తన గతాన్ని పూర్తిగా మరిచిపోయింది. అంతేకాకుండా, పరిపక్వత కలిగిన లీడర్లు లేని పార్టీగా చరిత్రలో నిలిచిపోయే దిశగా పయనిస్తున్నది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, పీవీల హయాంలో భారత్ అద్భుతమైన ప్రగతిని సాధించింది. నెహ్రూ శాస్త్ర సాంకేతిక రంగాలకు ఇతోధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఇస్రో, బీహెచ్‌ఈఎల్, డీఆర్‌డీఎల్ లాంటి సంస్థలను నెలకొల్పారు. భాక్రానంగల్, నాగార్జునసాగర్ తదితర భారీ సాగునీటి ప్రాజక్టులకు ఆయన రూపకల్పన చేశారు. ఇందిరాగాంధీ హయాంలో గ్రీన్ రెవల్యూషన్ ఊపందుకున్నది. రాజీవ్‌గాంధీ కాలంలో టెలి కమ్యూనికేషన్ వ్యవస్థ వృద్ధిచెందింది. పీవీ హయాంలో భారత ఆర్థిక వ్యవస్థ వేగం పుంజుకున్నది. ఇంతటి ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ నేడు దేశాభివృద్ధిని గాలికి వదిలివేసింది. ప్రజలకు ఉచితాలను ఎరగా వేస్తూ అధికారంలోకి రావడానికి అవస్థలు పడుతుండటం శోచనీయం. ఇప్పుడు మల్లికార్జున ఖర్గే మాత్రమే ఆ పార్టీకి ఏకైక రాజకీయ నాయకుడు, సలహాదారుడు. దేశం గురించి, దేశ ఆర్థికవ్యవస్థ గురించి పట్టించుకోకుండా ఉచితాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారు. గద్దెనెక్కడమే లక్ష్యంగా కర్ణాటక, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్‌లో ఇచ్చిన గ్యారెంటీలకే దిక్కు లేదు. వాటిని అమలుచేయలేక ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అవస్థలు పడుతున్నాయి. సాక్షాత్తూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులపై అవగాహన లేకుండా హామీలు ఇవ్వకూడదని హితవు పలికారు. అయినా ఆ పార్టీ నాయకత్వానికి బుద్ధి రావడం లేదు. త్వరలో జరగబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో కూడా ఆ పార్టీ హామీల వర్షం కురిపించింది. మహిళలకు ఉచిత బస్సు, రూ.500కే ఏటా ఆరు గ్యాస్ సిలిండర్లు, రైతులకు రూ.3 లక్షల రుణమాఫీ, డిగ్రీ పూర్తిచేసిన నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి, ఏటా రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, వంద యూనిట్ల వరకు ఉచిత కరెంట్.. ఇలా ఎన్నో హామీలను కాంగ్రెస్ గుప్పించింది. తెలంగాణలో ఏ ఒక్క హామీ అమలుకాలేదు. ఉచితాలు, సబ్సిడీల పేరుతో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కొన్ని లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసింది. ఇలాంటి తాయిలాలు కాకుండా ఆర్థిక వనరులను పెంపొందించే శాశ్వత పరిశ్రమలు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, రోడ్డు రవాణా సౌకర్యాలు, అడవుల విస్తరణ, దవాఖానలు, విద్యాలయాలు, విద్యుత్తు ఉత్పత్తి కేంద్రా లు, వ్యవసాయ అనుబంధ రంగాలు, టూరిజం, సమాచార సాంకేతిక రంగాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రజలూ అవే కోరుకుంటున్నారు. భవిష్యత్తు తరాలకు కావాల్సిన అవసరాలను తీర్చాలి. వాటిని సమకూర్చే నాయకులు ఇప్పుడు దేశానికి కావాలి. ప్రస్తుతం దేశం గురించి ఆలోచించే నాయకులు ఎవరూ కాంగ్రెస్ పార్టీలో మచ్చుకైనా కనపడటం లేదు. ఆ పార్టీ నాయకులకు దేశ ఆర్థిక వ్యవస్థపై సమగ్ర అవగాహన లేదు. హస్తం పార్టీ మళ్లీ బలపడాలంటే దూరదృష్టి కలిగిన నాయకుడు కావాలి. దేశాన్ని ముందుకు నడిపించే ధీశాలి కావాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేండ్లు పూర్తయ్యే నాటికి మనం ఇంకా ఏం సాధించాలి? అని ఆలోచించే నేతలు ఆ పార్టీకి కావాలి. కాంగ్రెస్ పార్టీయే కాదు, ఏ పార్టీ అయి నా ఇలా గొప్ప ఆలోచనలతో ముందుకు వచ్చినపుడే ప్రజలు ఆదరిస్తారు.

# దిగుమతులతో దేశ భద్రతకు ముప్పు!

ఆధునిక కాలంలో ఎవరూ ఊహించని రీతిలో హెజ్బొల్లాపై ఇటీవల ఇజ్రాయెల్ చేసిన వినూత్నమైన దాడులు ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాయి. హెజ్బొల్లా తీవ్రవాదులే లక్ష్యంగా జరిగిన పేజర్లు, వాకీటాకీల పేలుళ్లలో ఆ సంస్థకు భారీ నష్టం జరిగింది. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో మరణాలు సంభవించగా.. వేల మంది గాయాలపాలయ్యారు. ప్రధానంగా విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న పరికరాలే లక్ష్యంగా జరిగిన ఈ దాడులు సరికొత్త భయాందోళనలకు దారితీశాయి. దిగుమతి చేసుకునే ఆయుధాల వాడకంపై అనుమానాలను రేకెత్తించాయి. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా రక్షణరంగ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉన్న నేపథ్యంలో దేశ భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఏడాది కిందట మొదలైన యుద్ధం క్రమంగా పశ్చిమాసియా అంతటా వ్యాపిస్తున్నది. ఈ యుద్ధంలో ఇరువైపులా భారీగా ప్రాణనష్టం సంభవించింది. ఈ నేపథ్యంలోనే ఇరాన్, లెబనాన్ లాంటి దేశాలు, హెజ్బొల్లా, హౌతీ లాంటి ఉగ్రవాద సంస్థలు పాలస్తీనాకు మద్దతుగా నిలిచాయి. లెబనాన్ పరోక్ష సహకారంతో ఇజ్రాయెల్‌పై మొదటినుంచీ హెజ్బొల్లా విరుచుకుపడుతున్నది. దాన్ని నిలువరించే క్రమంలోనే పేజర్లు, వాకీటాకీలను ఇజ్రాయెల్ పేల్చింది. టెలిఫోన్లు, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు లాంటి అధునాతన కమ్యూనికేషన్ పరికరాలు అందుబాటులోకి వచ్చిన ఈ కాలంలోనూ హెజ్బొల్లా ఇప్పటికీ పేజర్లు, వాకీటాకీలనే వాడుతుండటం ఆశ్చర్యకరం. అత్యాధునిక పరికరాలను ఉపయోగించి హెజ్బొల్లా జరిపే అన్ని సంభాషణలను ఇజ్రాయెల్ ట్రాక్ చేస్తున్నది. ఈ కారణంగానే ఇజ్రాయెల్ వద్దనున్న ట్రాకింగ్ వ్యవస్థలకు చిక్కకుండా ఉండేందుకు దశాబ్దాల కిందటి పేజర్లనే హెజ్బొల్లా వినియోగిస్తున్నది. తయారీ సమయంలోనే పేజర్లను ట్యాంపర్ చేసి, వాటిలో చిన్న మొత్తంలో పేలుడు పదార్థాలను ఇజ్రాయెల్ అమర్చినట్టు తెలుస్తున్నది. ఇప్పుడు ఈ అంశమే మన దేశం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని నొక్కిచెప్తున్నది. ఎందుకంటే, ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా ఆయుధాలను దిగుమతి చేసుకుంటున్నది మన దేశమే కావడం గమనార్హం. ప్రపంచ దిగుమతుల్లో భారత్ వాటా 9.8 శాతం. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిప్రీ) ప్రకారం.. 2014-23 మధ్యకాలంలో బీజేపీ హయాంలో గతంతో పోలిస్తే 4.7 శాతం దిగుమతులు పెరిగాయి. భారత దిగుమతుల్లో 36 శాతం రష్యా నుంచి వస్తున్నవే. ఫ్రాన్స్, అమెరికాల వాటా 46 శాతం. అంతేకాదు, ఇజ్రాయెల్‌తో పాటు మరికొన్ని దేశాల నుంచి కూడా భారత్ ఆయుధాలను దిగుమతి చేసుకుంటున్నది. ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లాంటి గొప్ప గొప్ప నినాదాలు ఇచ్చే మోదీ హయాంలోనే రక్షణరంగ దిగుమతులు మరింతగా పెరిగాయి. అదే సమయంలో బడ్జెట్‌లో రక్షణరంగ కేటాయింపులు భారీగా పడిపోయాయి. 2014లో మొదటిసారి మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో 17 శాతంగా ఉన్న రక్షణరంగ కేటాయింపులు తాజా బడ్జెట్‌కు వచ్చేసరికి 13 శాతానికి దిగజారాయి. అంతేకాదు, రక్షణరంగ వ్యయం జీడీపీలో 2 శాతం కంటే దిగువకు పరిమితమైంది. విదేశాల నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుంటుండటం వల్ల మరో నష్టమూ జరుగుతున్నది. ఆలస్యం కారణంగా ఉత్పత్తులు సమయానికి అందుబాటులోకి రావడం లేదు. తేజస్ ఎంకే-1ఏ ఫైటర్ జెట్ విషయాన్నే తీసుకుందాం. ఈ ఫైటర్ జెట్ ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో చెప్పలేని పరిస్థితి. విదేశాల నుంచి దిగుమతి కావాల్సిన దాని ఇంజిన్ సమయానికి అందకపోవడమే అందుకు ప్రధాన కారణం. అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ సంస్థ ఇంజిన్‌ను సమయానికి అందించడంలో విఫలమవడంతో ఈ ఏడాది మార్చిలో అందుబాటులోకి రావాల్సిన ఈ ఫైటర్ జెట్ ఇప్పటికీ అందుబాటులోకి రాలేదు. జెట్ ఇంజిన్ ఉష్ణోగ్రతను గణించే ఓ చిన్న పరికరం కూడా ఇంకా దిగుమతి కాలేదు. ఇలా చిన్న చిన్న పరికరాల కోసం కూడా విదేశాలపై ఆధారపడటం మన రక్షణ రంగ దుస్థితికి నిదర్శనం. పాకిస్థాన్‌కు అతిపెద్ద రక్షణ రంగ ఎగుమతిదారుగా ఉన్న చైనాలో తయారైన డ్రోన్ పరికరాలను దేశంలోని పలు కంపెనీలు దిగుమతి చేసుకుంటున్నాయి. డ్రోన్లలో వాడే కెమెరాలు, సాఫ్ట్‌వేర్, కమ్యూనికేషన్ పరికరాలకే ఈ నిషేధం పరిమితమైంది. హెజ్బొల్లాపై జరిగిన దాడుల నేపథ్యంలో ఇతర పరికరాలపై నిషేధం విధించడంతో పాటు దిగుమతులను కూడా భారీగా తగ్గించుకోవాల్సిన అవసరం ఉన్నది. అయితే, దేశంలో ఒక్కసారిగా విదేశీ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించడం అంత సులభం కాదు. దేశంలో ఉత్పత్తిని పెంచుకుంటూ క్రమంగా తగ్గించడం కష్టసాధ్యమూ కాదు. ప్రోటోటైప్ దశలో విదేశీ పరికరాలను వినియోగించడం వల్ల ఎలాంటి నష్టం ఉండదు. కానీ, ఉత్పత్తికి వచ్చేసరికి కచ్చితంగా దేశీయంగా తయారైన పరికరాలనే వాడాలి. అందుకు ఆత్మనిర్భర్ భారత్‌ను మరింత పటిష్ఠం చేయాలి. నినాదాలకే పరిమితమైపోయిన మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌లను క్షేత్రస్థాయిలోనూ అమలు చేయాలి. అందుకు బడ్జెట్ కేటాయింపులను పెంచడంతో పాటు ప్రభుత్వ రక్షణరంగ సంస్థలను బలోపేతం చేయాలి. దాంతో పాటు ప్రైవేట్ పెట్టుబడులకు కూడా ఎర్రతివాచీ పరచాలి. అప్పుడే దిగుమతుల తగ్గింపుతో పాటు దేశీయ ఉత్పత్తి లక్ష్యాన్ని కూడా చేరుకోగలం.



## ఈ జలపాతంలో స్నానం చేస్తే చర్మవ్యాధులు పోతాయట ఎక్కడ ఉంది ఎలా వెళ్లాలి



ఆకాశం నుండి దూకుతున్నట్లుండే జల తరంగాల హోరు. మనసును పరవశింపచేసే ప్రకృతి అందాల జోరు. ఆధునిక ప్రపంచానికి సుదూరంగా, సహజత్వానికి చేరువగా ఉండి చూపరులను కళ్ళు చెదిరే తన్మయత్వానికి గురిచేసే అందాల జలపాతం హొగెనక్కల్. దగ్గరకు వెళ్ళేవరకు ఆనవాలు కూడా కనిపించని ఈ జలపాతానికి కి.మీ. దూరంనుండే ఝుమ్మనే శబ్దం వినిపిస్తుంది. దగ్గరికీ వెళ్లాక మనల్ని మనమే మర్చిపోతాం. భారతీయ నయాగరా జలపాతంగా పిలిచే ఈ జలపాతం అందాలను వానాకాలంలో చూసిన వారెవ్వరైనా ఆనందంతో తడిసిముద్దయిపోతారు. ఈ వానకాలం తప్పకుండా సందర్శించాల్సిన అందాల విడిది హొగెనక్కల్ వాటర్ పాల్స్ మీకోసం. హొగెనక్కల్ జలపాతం కావేరీ నది ప్రాంతంలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడింది.. ఇది తమిళనాడు(%ఛీ%) రాష్ట్రం ధర్మపురి జిల్లాలో ఉంటుంది. బెంగళూరు నుండి 180 కిలోమీటర్లు, ధర్మపురి నుండి 46 కిలోమీటర్లు దూరం లో ఉంటుంది. కార్బొనటైట్ రాళ్ళు దక్షిణాసియాలో, ప్రపంచంలోనే పురాతనమైనవిగా భావిస్తారు. ఆకాశం నుండి దూకుతున్నట్లుండే జలపాతం.. అమితానందాన్నిచ్చే అనుభూతుల నిలయం. వానకాలంలో ఈ జలపాతం అందాలను చూడడానికి వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. జలపాతం నుండి జాలువారే నీరు రాళ్ళమీద పడినప్పుడు లేచిన నీటి తుంపర్లు పొగలాగా కనిపిస్తుంటుంది. కన్నడంలో హొగె అనగా పొగ, కల్ అంటే రాయి కలిపి హొగెనక్కల్ అంటే పొగలు చిమ్మే రాయి లేదా మంచు తుంపరల నుండి వచ్చే శబ్దం అని అర్థం.

**ఎన్నెన్నో జలపాతాలు**

నిజానికి ఇక్కడ ఉన్నది ఒక జలపాతం కాదు. అనేక జలపాతాలు ఉన్నాయి. ఇవన్నీ 250 మీటర్ల ఎత్తు నుండి భూమి మీదకు దూకుతుంటాయి. వర్షపు నీరు కొండ వాలులో ప్రయాణించి హొగెనక్కల్ దగ్గర నదిలో కలుస్తుంది. ఈ వాటర్ ఫాల్స్ నీరు కావేరి డ్యాం బ్యాక్ వాటర్. కర్ణాటకలోని బ్రహ్మగిరి కొండలలో తలకావేరి వద్ద జన్మించిన కావేరీ నది తూర్పు దిక్కుగా ప్రవహిస్తుంది. కొండ వాలులో ప్రవాహవేగం పెరిగి పిల్ల కాలువలతో కలిసి వడివడిగా ముందుకు సాగుతుంది. హొగెనక్కల్ చేరేసరికి కావేరీ నది చాలా విశాలంగా తయారై కొండ చరియల మీదు గా కిందికి జారుతూ.. జలపాతాల సమూహాన్ని తయారుచేస్తుంది. ఇక్కడి రెండు కొండలు ఒకే కొండ రెండుగా మధ్యకు నిలువునా చీలినట్లు ఉంటుంది. ఆ చీలికలోనే ప్రవాహం. ఆ ప్రవాహంలో పడవ ప్రయాణం సాహసమే. జలపాతంలోని నీరు దక్షిణంగా ప్రవహించి స్టాన్లీ జలాశయంలోకి చేరుతాయి. సుమారు 60 చ.మైళ్లు విస్తీర్ణంలో ఉన్న ఈ జలాశయంపై నిర్మించిన డ్యామ్ ద్వారా జల విద్యుత్తు ఉత్పత్తి అవుతున్నది. అలాగే పంట పొలాలకు సాగు నీరూ అందుతున్నది.

**ఔషధగుణాల నీరు**

హొగెనక్కల్ ఆరోగ్యపరంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నీటిలో స్నానం చేస్తే చర్మవ్యాధులు పోతాయంటారు. ఈ ప్రదేశం మసాజ్‌కు ప్రసిద్ధి. ఆయుర్వేద తైలాలతో చేసే మర్దనతో కీళ్లనొప్పులు, అనారోగ్య సమస్యలు తగ్గిపోతాయంటారు. వేలాదిమంది ఈ జలపాతం కింద జలకాలాడుతారు. దానికనుగుణంగా ఇక్కడ వంతెనలు ఏర్పాటు చేశారు. ఇక్కడి స్థానికులకు ఆయుర్వేద తైలాల తయారీ ఓ కుటీర పరిశ్రమ.

**చేపలు రుచి చూడాల్సిందే**

హొగెనక్కల్ ట్రిప్‌లో మర్చిపోకుండా రుచి చూడాల్సింది ఒకటుంది. నదిలో చేపలు పట్టి అక్కడే కాల్చి ఇస్తారు. ఇక్కడి అందాలను చూడడానికి వచ్చే వారిలో చాలామంది ఈ చేపల రుచిని ఆస్వాదిస్తారు. జలపాతం హోరులో జలపుష్పాలను ఆరగిస్తుంటే.. ఆ రుచి మరెక్కడా లభించదనిపిస్తుంది. అరుదైన ప్రకృతి సోయగాలను సొంతం చేసుకున్న ఈ ప్రదేశంలో ఎంతసేపు ఉన్నా ఇంకా ఉండాలనే అనిపిస్తూ ఉంటుంది.

**అందాలను వీక్షిస్తూ**

బెంగళూరు నుండి ఉదయం బయలు దేరి రాత్రికి తిరిగి బెంగళూరు చేరితే ట్రిప్ థ్రిల్‌గా ఉంటుంది. బెంగళూరులో బయలు దేరినప్పటి నుండి ఎంజాయ్‌మెంట్ మొదలైనట్లే. సిటీ దాటి గ్రామీణ ప్రాంతంలోకి దారి తీసినప్పటి నుండి ప్రకృతి సిద్ధమైన సహజ అందాలు ఒక్కొక్కటిగా కనువిందు చేస్తాయి. రోడ్డుకు రెండు వైపులా పచ్చటి మల్బరీ తోటలుంటాయి. ఇక్కడ పట్టుపురుగుల పెంపకం కేంద్రాలు ఎక్కువ. వెడల్పాటి ఆకులను సన్నగా కత్తిరించి పురుగులకు ఆహారంగా వేస్తుంటారు. తీసేవాళ్ళు హొగెనక్కల్‌ను రొమాంటిక్ పాటలు తీయడానికి ఎన్నుకుంటారు.

**వానకాలంలో..**

ఎండాకాలంలో, నీరు ఎక్కువగా లేని సమయంలో ఈ జలపాతంలో తెప్పలపై పయనిస్తారు. వానాకాలంలో నిపుణులైన మత్స్యకారుల సహాయంతో తెప్పల విహారం ఉంటుంది. అత్యంత సాహసంగా సాగే ఈ క్రీడలో వెదురు బద్దలతో తయారు చేసిన ఒక చిన్న బోటును ఉపయోగిస్తారు. హంపి సందర్శనకు వచ్చిన పర్యాటకులు నదిలో తెప్ప ప్రయాణం చేస్తారు. నదిలో తెప్పపై పయానిస్తూ.. హంపి శిథిలాలను చూడడం అద్భుతమైన అనుభూతి. అలల తాకిడి ఎక్కువగా ఉన్న చోట ఈ తెప్ప ప్రయాణం మరింత ఆనందం కలిగిస్తుంది.

**ఎలా వెళ్లాలి?**

తమిళనాడు రాష్ట్రంలో ఉన్నా.. బెంగళూరు నుంచి ఇక్కడికి చేరుకోవడం సులభం. బెంగళూరు వరకు విమా నం, రైలు మార్గాల్లో చేరుకోవాలి. అక్కడి నుంచి రోడ్డు మార్గం 180 కి.మీ. ఈ ప్రాంతానికి 115 కి.మీ దూరం లో ఉన్న సేలం వరకు రైలు మార్గం ద్వారా వెళ్లి అక్కడి నుంచి టాక్సీలో, బస్సులో హొగెనక్కల్ చేరుకోవచ్చు. బెంగళూరు నుండి 4గంటల్లో, చెన్నై నుంచి 6 గంటల్లో, సేలం నుంచి 2 గంటల్లో, ధర్మపురి నుంచి గంటలో చేరుకోవచ్చు. రోడ్డుకు రెండు వైపులా పచ్చటి తివాచీ పరిచినట్లుగా మల్బరీ తోటలు ఉంటాయి.

### కార్గో 'త్రీ-వీలర్ల'కు రెండో విడత సబ్సిడీ..

## ఒక్కో ఆటోకు ఎంతొస్తుందంటే?



ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన పీఎం ఇ-డ్రైవ్ పథకం కింద కార్గో త్రీ వీలర్ ఆటోలకు రెండో విడత సబ్సిడీని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. అనుకున్న లక్ష్యాన్ని ముందుగానే చేరుకున్న క్రమంలో ముందుగానే ప్రారంభించింది. రెండో విడతలో ఒక్కో త్రీవిలర్‌కు రూ.25 వేల వరకు సబ్సిడీ ఇవ్వనుంది కేంద్రం. మరి ఆ వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను తీసుకొచ్చిన సంగతి తెలిసింది. ప్రస్తుతం పీఎం ఇ-డ్రైవ్ స్కీమ్ అందుబాటులో ఉంది. దీని ద్వారా రెండు విడతలుగా రాయితీ కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ క్రమంలోనే సరకు రవాణా కోసం ఉపయోగించే ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు (ఆటో రిక్షాలు) కొనుగోలుదారులకు రెండో విడత సబ్సిడీ ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇకపై కొనుగోలు చేసే విద్యుత్ త్రీ చక్రవాహనాలకు రెండో విడత సబ్సిడీ వర్తించనుంది. మరి ఒక్కో ఆటోకు ఎంత సబ్సిడీ వస్తుంది? అనేది తెలుసుకుందాం.ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.10,900 కోట్లతో పీఎం ఇ-డ్రైవ్ పథకాన్ని ప్రారంభించింది. ఈ క్రమంలో మొదటి విడతలో త్రీ-వీలర్ల విభాగంలో ఒక్కో వాహనానికి రూ.50 వేల చొప్పున సబ్సిడీ అందించింది. ఇక రెండో విడతలో దానిలో సంగం అంటే రూ.25 వేలు సబ్సిడీ ఇవ్వనుంది. ఈ ఏడాది సెప్టెంబర్ 2024లోనే పీఎం ఇ-డ్రైవ్ పథకాన్ని కేంద్ర ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎల్5 కేటగిరి ఎలక్ట్రిక్ త్రీవీలర్ వాహనాల విభాగంలో ఈ ఆర్థిక సంవత్సరంలో 80,546 వాహనాలకు, వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26లో 1,24,846 వాహనాలకు రాయితీ కల్పించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించుకుంది. అయితే ఈ ఆర్థిక ఏడాది లక్ష్యాన్ని నవంబర్ 7, 2024 నాటికే సబ్సిటీ ఇవ్వాల్సిన వాహనాల సంఖ్య 80,546 దాటిపోయింది.ఈ కారణంగానే వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 అంటే ఏప్రిల్ 1, 2025 నుంచి ప్రారంభించాల్సిన రెండో విడత రాయితీ పథకాన్ని ముందుగానే ప్రారంభించింది. నవంబర్ 8, 2024 నుంచి 2026, మార్చి 31 వరకు వాహన పోర్టల్‌లో నమోదయ్యే 1,24,846 ఎలక్ట్రిక్ కార్గో త్రీవీలర్లకు ఈ సబ్సిడీ అందించనుంది. వాహనాలను బట్టి కిలోవాట్ అవర్ బ్యాటరీకి రూ.2,500 చొప్పున సబ్సిడీ ఇవ్వనుంది. తొలి విడతలో కిలోవాట్ అవర్ బ్యాటరికీ రూ.5 వేల చొప్పున రాయితీ కల్పించింది. రెండో విడతలో అందులో సగం ఇస్తామని ముందుగానే నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ పథకం కింద ఎలక్ట్రిక్ టూ వీలర్లు, త్రీ వీలర్లకు రూ.10,900 కోట్లు రాయితీ కల్పించాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది.

## ప్రభుత్వ స్కీమ్ PPFలో ఇన్వెస్ట్ చేయాలా? ఇలా ఇంట్లోంచే SBIలో అకౌంట్ తీసుకోవచ్చు!




కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పొదుపు పథకం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో మీరు డబ్బులు పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా? అయితే మీరు పోస్టాఫీసుతో పాటు బ్యాంకుల్లోనూ ఖాతా తీసుకొవచ్చు. మీరు దేశీయ దిగ్గజ బ్యాంక్ ఎస్బీఐలో చాలా ఈజీగా పీపీఎఫ్ అకౌంట్ తీసుకోవచ్చు. ఇంట్లో కూర్చునే యోనో యాప్ ద్వారా చాలా సింపుల్ ప్రాసెస్ ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ఆ వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) స్కీమ్‌కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. దీర్ఘకాలంలో ఇందులో మంచి రాబడి అందుకోవచ్చు. పోస్టాఫీసుతో పాటు బ్యాంకుల్లోనూ ఈ స్కీమ్‌లో చేరేందుకు అవకాశం ఉంది. మీరు కూడా పీపీఎఫ్ పథకంలో పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తున్నారా? అయితే ఇది మీకోసమే. మీరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%వాదీ×%)లో చాలా సులభంగా పీపీఎఫ్ ఖాతా తెరవవచ్చు. ఎస్‌బీఐ యోనో యాప్ (%ూచీూ ూజూజూ%) ద్వారా తమ పేరుపై ఈజీగా పీపీఎఫ్ అకౌంట్ ఓపెన్ చేయవచ్చు.ఈ పథకంలో ఒకేసారి లంప్‌సమ్ విధానంలో పెట్టుబడి పెట్టవచ్చు లేదా విడతల వారీగా కొద్ది కొద్దిగా ఇన్వెస్ట్ చేయవచ్చు. ప్రతి సంవత్సరం మార్చి 31వ తేదీన వడ్డీ అనేది జమ అవుతుంటుంది. ప్రతి నెల 5వ తేదీలోపు ఉన్న కనీస బ్యాలెన్స్ ఆధారంగా వడ్డీ లెక్కిస్తారు. అంటే ప్రతి నెలా 5వ తేదీలోపు డబ్బులు జమ చేసినట్లయితే దానిపైనా వడ్డీ వస్తుంది. దీంతో ఎక్కువ రాబడి పొందవచ్చు.. అయితే ఎస్‌బీఐ యోనో యాప్ ద్వారా ఇంట్లో నుంచే ఏ విధంగా పీపీఎఫ్ అకౌంట్ తెరవవచ్చో ఇప్పుడు మన ఈజీ స్టెప్స్‌లో తెలుసుకుందాం.ముందుగా ఎస్‌బీఐ యోనో యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. యోనో యాప్ లోకి లాగిన్ కావాలి. అందులో మై ఇన్వెస్ట్‌మెంట్స్ ఆప్షన్‌లోకి వెళ్లిన తర్వాత కొత్త పీపీఎఫ్ అకౌంట్ కోసం అప్లికేషన్ కోసం ఓపెన్ పీపీఎఫ్ అకౌంట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.రెండో స్టెప్‌లో మీ వివరాలు వెరిఫై చేసి బ్రాంచీని ఎంచుకోవాలి. అందుకోసం మీ ఖాతా ఉన్న హోమ్ బ్రాంచ్ లేదా ఇతర బ్రాంచీలను ఎంచుకోవచ్చు. అయితే, డీఫాల్ట్‌గా హోమ్ బ్రాంచీ ఉంటుంది. లేదా బ్రాంచ్ కోడ్, జీపీఎస్ లొకేషన్ ఆధారంగా వేరే బ్రాంచీలను సైతం ఎంచుకునే వీలుంటుంది.మూడో స్టెప్‌లో నామినీ వివరాలు ఇవ్వాలి. పీపీఎఫ్ ఖాతాకు గరిష్ఠంగా నలుగురి పేర్లను నామినీలుగా చేర్చవచ్చు.నాలుగో స్టెప్‌లో యోనో యాప్ లావాదేవీ ఖాతాల నుంచి క్రెడిట్ల కోసం నెలవారీ స్టాండింగ్ సూచనలను సెటప్ చేయాలి.ఐదో స్టెప్‌లో మీ వివరాలను ఓసారి పునఃసమీక్షించుకుని డేటాను ధ్రువీకరించాలి. అలాగే మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కి వచ్చే ఓటీపీని ఎంటర్ చేసి నియమ నిబంధనలకు యాక్సెప్ట్ చేయాలి.చివరగా మీకు పీపీఎఫ్ అకౌంట్ ఓపెనింగ్ ప్రాసెస్ పూర్తవుతుంది. ఆ తర్వాత మీ తొలి విడత పెట్టుబడి చెల్లించాలి.

## అధిక వడ్డీ ఇచ్చే స్పెషల్ 'ఎఫ్‌డీ' స్కీమ్.. ఇంకో 2 రోజులే ఛాన్స్.. రూ.5 లక్షలకు ఎంతొస్తుంది?

అధిక వడ్డీ ఆఫర్ చేస్తూ ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఇండియన్ బ్యాంక్ అందిస్తోన్న స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ గడువు ఈనెలాఖరుతో ముగుస్తుంది. ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసే వారికి గరిష్ఠంగా 8.05 శాతం మేర వడ్డీ అందిస్తోంది. అధిక వడ్డీ కోరుకునే వారు నవంబర్ 30వ తేదీలోపు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. మరి ఇందులు రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత చేతికి ఎంతొస్తుంది? కాల వ్యవధి ఎంత? అనే పూర్తి వివరాలు ఇప్పుడే మనం తెలుసుకుందాం. కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని ఇండియన్ బ్యాంక్ తమ కస్టమర్ల కోసం అత్యధిక వడ్డీ రేటు ఆఫర్ చేస్తూ ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు అందిస్తోంది. అందులో ఓ స్కీమ్ గడువు నవంబర్ 30, 2024తో ముగుస్తుంది. ఈ పథకం ద్వారా గరిష్ఠంగా 8.05 శాతం మేర వడ్డీ పొందవచ్చు. ఎలాంటి రిస్క్ లేకుండా అధిక రాబడి కోరుకునే వారు గడువు ముగిసేలోపు ఇందులో ఇన్వెస్ట్ చేయడం మంచిది. ఇప్పటికే పలు మార్లు ఈ స్కీమ్ గడువు పొడిగించిన క్రమంలో మరోసారి పొడిగించే అవకాశాలు కనిపించడం లేదు. ప్రస్తుతం ఇండియన్ బ్యాంకు సాధారణంగా డిపాజట్లపై 2.80 శాతం నుంచి 7.10 శాతం వరకు వడ్డీ అందిస్తోంది. స్పెషల్ స్కీమ్ ద్వారా మాత్రమే 8.05 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

ఇండ్ సూపర్ 300 డేస్ స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్..

ఇండ్ సూపర్ 300 డేస్ స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ కాల వ్యవధి 300 రోజులుగా ఉంటుంది. ఇందులో రూ. 5 వేల నుంచి రూ. 3 కోట్ల వరకు డబ్బులు డిపాజిట్ చేసుకోవచ్చు. సాధారణ కస్టమర్లకు అయితే వడ్డీ రేటు 7.05 శాతం ఆఫర్ చేస్తోంది. అదే 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు 7.55 శాతం, 80 ఏళ్ల వయసు దాటిన సూపర్ సీనియర్ సిటిజన్లకు 7.80 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇందులో జనరల్ కస్టమర్ రూ. 5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత రూ. 5,29,700 వరకు వస్తాయి. అదే సీనియర్లకు రూ. 5,31,800 వరకు, సూపర్ సీనియర్లు అయితే రూ. 5,32,900 వరకు లభిస్తాయి.

ఇండ్ సూపర్ 400 డేస్ స్కీమ్..

ఇండియన్ బ్యాంకు ఇండ్ సూపర్ 400 డేస్ స్కీమ్ ద్వారా అధిక వడ్డీ ఇస్తోంది. ఈ స్కీమ్ కాల వ్యవధి 400 రోజులుగా ఉంటుంది. కనీసం రూ. 10 వేల నుంచి రూ. 3 కోట్ల వరకు డిపాజిట్ చేయవచ్చు. సాధారణ డిపాజిటర్లకు 7.30 శాతం వడ్డీ ఇస్తుండగా.. సీనియర్ సిటిజన్లకు 7.80 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.05 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇందులో సాధారణ డిపాజిట్ రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత రూ. 5,40,000 వరకు వస్తాయి. అదే సీనియర్ సిటిజన్ అయితే రూ. 5,42,700 వరకు, సూపర్ సీనియర్ సిటిజన్ అయితే రూ. 5,44,000 వరకు లభిస్తాయి.

### ఒకటి కన్నా ఎక్కువ పాన్ కార్డులుంటే

## రూ.10 వేలు ఫైన్.. వెంటనే ఇలా సరెండర్ చేయండి!

కేంద్ర ప్రభుత్వ పాన్ కార్డులో కీలక మార్పులు చేస్తోంది. క్యూఆర్ కోడ్‌తో కొత్త పాన్ కార్డులు ఇవ్వనుంది. ఈ క్రమంలో తలెత్తుతున్న పలు ప్రశ్నలకు వివరణ ఇచ్చింది. ఒకటికి మించి పాన్ కార్డులు ఉన్న వారు ఏం చేయాలి? తమ పేరుపై ఎన్ని పాన్ కార్డులు ఉన్నాయని తెలుసుకోవడం ఎలా? ఉంటే ఎక్స్ ట్రా కార్డును ఎలా సరెండర్ చేయాలనే విషయాలను వెల్లడించింది. ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం ప్రకారం ఒకటికి మించి పాన్ కార్డులు ఉంటే రూ.10 వేల వరకు జరిమానా కట్టాల్సి రావచ్చు. మరి మీ పేరుపై ఎన్ని కార్డులు ఉన్నాయో చెక్ చేసుకోండి. ఆదాయపు పన్ను విభాగం పర్మనెంట్ అకౌంట్ నంబర్ (పాన్) 2.0 ప్రాజెక్టుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఇటీవలే ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా పన్ను చెల్లింపుదారులకు సేవలను మరింత సులభతరం చేయడం, పాన్ కార్డులు, ట్యాన్ కార్డుల జారీ, నిర్వహణను అధునికీకరణించడం వంటి వాటి కోసం ఈ కొత్త ప్రాజెక్టు చేపట్టింది. ఇందులో భాగంగా క్యూఆర్ కోడ్‌తో కొత్త పాన్ కార్డులను జారీ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ క్రమంలో పన్ను చెల్లింపుదారుల్లో పలు ప్రశ్నలు తెలత్తాయి. ఈ క్రమంలో ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం పాన్ 2.0 ప్రాజెక్టుకు సంబంధిచిన తరుచూ అడిగే ప్రశ్నలకు వివరణ ఇచ్చింది. ఈ మేరకు నవంబర్ 26వ తేదీన పీఐబీ ఓ ప్రకటన విడుదల చేసింది.అందులో ప్రధానంగా ఒకటి కన్నా ఎక్కువ పాన్ కార్డులు కలిగి ఉన్న ట్యాక్స్ పేయర్ల పరిస్థితి ఏంటి? తమ పేరుపై ఎన్ని పాన్ కార్డులు ఉన్నాయని ఎలా తెలుసుకోవాలి? ఉంటే పెనాల్టీ చర్యలను ఎదుర్కోకుండా ఏ విధంగా ఆ కార్డును రద్దు చేయాలి? అనే ప్రశ్నపై చర్చ కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆదాయపు పన్ను వివరణ ప్రకారం.. 'ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం 1961లోని నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి ఒకటికి మించి పాన్ కార్డులు కలిగి ఉండకూడదు. ఒక వేళ ఏ వ్యక్తి వద్దనైనా ఒకటికి మించి పాన్ కార్డులు ఉంటే.. వెంటనే జురిసిడిక్షనల్ అసెసింగ్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లాలి. అదనపు పాన్ కార్డును డిలిట్ లేదా డీయాక్టివేట్ చేయించాలి. పాన్ 2.0 ప్రాజెక్టులో భాగంగా డుప్లికేట్ పాన్ రిక్వెస్టులను ఈజీగా గుర్తించే




వ్యవస్థ వస్తోంది. ఒకటికి మించి పాన్ కార్డుల జారీని తగ్గించేందుకు తగిన సాంకేతికతను తీసుకోస్తున్నాం.' అని పేర్కొంది.కాబట్టి మీకు జారీ చేయబడిన ఏదైన ఇతర పాన్ మీకు కనిపిస్తే ఆదాయపు పన్ను శాఖకు తెలియజేయడం ద్వారా మీరు దాన్ని త్వరగా రద్దు చేసుకోవాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టంలోని సెక్షన్ 272బీ ప్రకారం ఒకటికి మించి పాన్ కార్డులు ఉంటే మీపై ట్యాక్స్ ఆఫీర్ రూ.10 వేల వరకు పెనాల్టీ విధించేందుకు అవకాశం ఉంది. అందుకే రూ.10 వేల జరిమానా పడకముందే అదనపు కార్డును సరెండర్ చేయాల్సి ఉంటుంది. ఆదాయపు పన్ను వెబ్‌సైట్ ప్రకారం..' అదనపు పాన్ కార్డులను సరెండర్ చేసేందుకు మీరు పాన్ చేంజ్ రిక్వెస్ట్ అప్లికేషన్ ఫారాన్ని నింపి సబ్మిట్ చేయాలి. ఆ ఫారంపై మీరు ఉపయోగించే పాన్ కార్డు నంబర్‌ను రాయాల్సి ఉంటుంది. అలాగే మీ పేరుపై ఉన్న ఇతర పాన్ కార్డుల వివరాలన్నీ ఫారంలోని ఐటమ్ నంబర్ 11లో సూచించాలి. ఆయా పాన్ కార్డుల కాపీలను జత చేసి సంబంధిత ఇన్‌కమ్ ట్యాక్స్ అసెసింగ్ ఆఫీసర్‌కు సబ్మిట్ చేయాలి.' దీంతో మీకు అవసరం లేని పాన్ కార్డులు రద్దు చేస్తారు.

## రూ.27 కోట్ల ఐపీఎల్ వేతనంలో.. పంత్ చేతికి వచ్చేది ఎంత..? కట్టే పన్నులు ఎంత..?




ఐపీఎల్ 2025 మెగా వేలంలో రిషబ్ పంత్‌ను రూ.27 కోట్లకు లక్నో కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. 2025 ఐపీఎల్ సీజన్‌కు గానూ పంత్‌కు లక్నో యాజమాన్యం రూ.27 కోట్ల వేతనం చెల్లిస్తుంది. అయితే అతడి చేతికి మాత్రం అంత మొత్తం అందదు. పన్నులు, సెస్‌లు పోనూ మిగతా మొత్తాన్ని రిషబ్ అందుకోనున్నాడు.ఐపీఎల్ 2025 మెగా వేలంలో టీమిండియా స్టార్ ప్లేయర్ రిషబ్ పంత్ రూ.27 కోట్లకు అమ్ముడై.. లీగ్ వేలం చరిత్రలో సరికొత్త రికార్డును నమోదు చేశాడు. వేలం తొలి రోజు రిషబ్ పంత్ కోసం లక్నో సూపర్ జెయింట్స్ రూ.20.75 కోట్లకు గరిష్టంగా బిడ్ వేయగా.. ఢిల్లీ క్యాపిటల్స్ ఆర్టీఎం ఉపయోగించడంతో.. ఏకంగా రూ.27 కోట్లు ఆఫర్ చేసి మరీ లక్నో పంత్‌ను దక్కించుకుంది.2022 డిసెంబర్ చివర్లో ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన రిషబ్ పంత్.. ఇక క్రికెట్ ఆడటం కష్టమని భావించారంతా. కానీ మోకాలి సర్జరీ చేయించుకున్న రిషబ్.. పట్టుదలతో మళ్లీ బ్యాట్ చేతపట్టాడు. టీమిండియాలో చోటు దక్కించుకోవడమే కాకుండా.. మళ్లీ మునపటి ఆటతీరును కనబరుస్తూ భారత జట్టులో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు.ఎట్టి పరిస్థితుల్లో నమ్మకం కోల్పోకూడదనే స్వభావం ఉన్న పంత్‌ను తాము పక్కా ప్లానింగ్‌తోనే కొనుగోలు చేశామని.. అతడి కోసం రూ.25 కోట్ల నుంచి రూ.27 కోట్లు ఖర్చు చేయాలని ముందే అనుకున్నామని లక్నో ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గోయెంకా తెలిపారు.ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచిన రిషబ్ పంత్ వేలంలో రూ.27 కోట్లు పలికినప్పటికీ.. పన్నుల కారణంగా అతడి చేతికి మాత్రం అంత మొత్తం అందదు. పంత్ ఐపీఎల్ వేతనంపై 30 శాతం ఆదాయపు పన్ను వసూలు చేస్తారు. అంటే రూ.27 కోట్ల జీతంలో ఐటీనే రూ.8.06 కోట్లు ఉంటుంది. ఇక మిగిలేది రూ.18.94 కోట్లు. సర్‌ఛార్జీ, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సుంకాలు కూడా కలుపుకుంటే.. పంత్‌కు లక్నో ఇవ్వనున్న రూ.2 కోట్లలో రూ.11.48 కోట్లకుపైనే భారత ప్రభుత్వ ఖజానాకు చేరతాయి. అప్పుడు సుమారుగా రూ.15.52 కోట్లు పంత్ చేతికి అందుతాయి అయితే మేనేజర్ ఫీజు, ప్రయాణ ఖర్చులు, అకామిడేషన్, ఎక్విప్‌మెంట్ కొనుగోళ్లు, అకౌంటింగ్, ఇతరత్రా ఖర్చులను చూపిస్తే.. పంత్ చేతికి వచ్చే మొత్తం పెరగొచ్చు. ఒకవేళ సర్‌ఛార్జీలేవీ లేకుండా 30 శాతం పన్ను మాత్రమే కట్టాల్సి వస్తే.. పంత్ చేతికి రూ.18.9 కోట్లు వస్తాయి.నూతన ఆదాయ పన్ను విధానం ప్రకారం.. పంత్ అందుకునే రూ.27 కోట్లలో.. 30 శాతం ఐటీ, 25 శాతం సర్‌ఛార్జీ, 4 శాతం సెస్ పోను రూ.16.47 కోట్లు చేతికి వస్తాయని రాజశ్రీ దాస్‌గుప్తా అనే నిపుణుడు తెలిపారు.ఒకవేళ పంత్ గనుక ఐపీఎల్ సమయంలో గాయపడితే.. అతడికి పూర్తి వేతనం అందుతుంది. అదే టోర్నీకి ముందే గాయపడి.. ఐపీఎల్‌లో ఆడలేకపోతే పంత్ బదులు మరో ఆటగాణ్ని తీసుకునే హక్కు ఫ్రాంచైజీకి ఉంటుంది. టోర్నీకి ముందు గాయపడిన విదేశీ ఆటగాళ్లకు ఎలాంటి పరిహారం చెల్లించరు. అదే కాంట్రాక్టు ఉన్న టీమిండియా ప్లేయర్ గాయపడి ఐపీఎల్‌కు అందుబాటులో లేకపోతే. బీసీసీఐ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా అతడికి పూర్తి మొత్తాన్ని చెల్లిస్తారు. 2023 ఐపీఎల్ సీజన్లో యాక్సిడెంట్ కారణంగా ఆడనప్పటికీ.. పంత్‌కు ఇలాగే పూర్తి వేతనం చెల్లించారు.

## ఇన్ఫోసిస్- రిలయన్స్ యాప్‌తో నెలకు రూ. 30 లక్షల ఆదాయం..! వైరల్ వీడియోలో నిజమెంత?

సోషల్ మీడియాలో ఇటీవలి కాలంలో విస్తృతంగా నకిలీ సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతోంది. దీని బారిన పడి నష్టపోయే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది. డబ్బులు కోల్పోవడం, సున్నితమైన డేటా కోల్పోవడం వంటి నష్టాల్ని ఎదుర్కొంటున్నారు. ఇదే క్రమంలో ఇటీవల ఏఐ సాయంతో డీప్ ఫేక్ వీడియోలు రూపొందించి కూడా ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు రిలయన్స్- ఇన్ఫోసిస్ సంస్థలు కలిపి ఒక యాప్ రూపొందించినట్లు.. దీనితో భారత పౌరులు డబ్బులు సంపాదించొచ్చంటూ ఒక వీడియో వైరల్ అవుతుంది. ఇది నిజమైనదేనా చూద్దాం. టెక్నాలజీ ఎంత అభివృద్ధి అవుతుందో.. అదే రీతిన మరోవైపు నుంచి చెడు కూడా పెరిగిపోతోంది. అంటే లాభాలతో పాటే నష్టాలూ వెంటాడుతున్నాయి. మనం చెప్పకపోయినా.. చెప్పినట్లు స్టేట్‌మెంట్ల నుంచి వీడియోల వరకు దర్శనమిస్తున్నాయి. ప్రముఖులు ఎక్కువగా దీని బారిన పడుతున్నారు. ముఖ్యంగా డీప్‌ఫేక్స్ ఎక్కువయ్యాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించి.. ప్రజల్ని మోసం చేసే ప్రయత్నాలు పెరిగిపోతున్నాయి. గేమింగ్ యాప్స్, ఫైనాన్షియల్ యాప్స్ మొదలైన వాటిని పాపులర్ చేయించేందుకు విరాట్ కోహ్లీ, ముకేశ్ అంబానీ, నీరజ్ చోప్రా, సుధా మూర్తి వంటి ప్రముఖుల డీప్‌ఫేక్ వీడియోలు రూపొందించి వదులుతున్నారు. వీటిల్లో వీడియోల్ని చూసి ప్రజలు తొందరగా మోసపోతారని చెప్పొచ్చు. ఆర్థికంగా లాభాలు వస్తాయని నమ్మిస్తుంటారు. ఇది నమ్మే జనం దీంట్లో పెట్టుబడి పెట్టేందుకు సిద్ధపడతారు. ఇప్పుడు ఇలాగే.. భారత పౌరులు డబ్బులు సంపాదించుకునేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్ కలిసి ఒక యాప్ రూపొందించినట్లు వీడియో వైరల్ అవుతుంది.ఇన్ఫోసిస్ కో ఫౌండర్లు నారాయణ మూర్తి, నందన్ నీలేకని.. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ.. ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్‌తో తాము అభివృద్ధి చేసిన యాప్ గురించి చర్చిస్తున్నట్లు వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.

### క్లెయిమ్ ఏంటంటే..?

రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్ సంస్థలు కలిసి.. భారత పౌరులు డబ్బులు సంపాదించుకునేందుకు ఒక ఆటోమేటెడ్ యాప్ రూపొందించాయి. దీని ద్వారా నెలకు రూ. 30 లక్షల వరకు సంపాదించొచ్చు.

### వాస్తవం ఏంటి?

ఈ యాప్ సృష్టించారన్న దాంట్లో ఎలాంటి నిజం లేదు. దీనిని వీడియో ఏఐ ద్వారా రూపొందించారు. ఇన్ఫోసిస్, రిలయన్స్ కలిసి అలాంటి యాప్ ఏదీ ప్రారంభించలేదు.వీడియోలో కుడి వైపున పైన ఇండియా టుడే లోగో ఉంది. జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్ అందులో ముగ్గురు దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో కలిసి మాట్లాడుతున్నట్లు కనిపిస్తుంది. ముకేశ్ అంబానీ, నందన్ నీలేకని, నారాయణ మూర్తి ముగ్గురు అక్కడ ఉన్నారు. భారత పౌరులు సులువుగా డబ్బును ఆర్జించగలిగే యాప్ అభివృద్ధి చేస్తున్నామని అందులో చెప్పారు. తానే స్వయంగా యాప్ ఉపయోగించి చెక్ చేశానని నారాయణ మూర్తి వీడియోలో చెప్పారు. ముకేశ్ కూడా తాము అత్యుత్తమ ఇంజినీర్లను నియమించుకున్నట్లు అందులో చెబుతున్నట్లు ఉంది. నందన్ నీలేకని కూడా ఆర్థిక వ్యవస్థను పెంచేందుకు ఇదే మంచి అవకాశం అని అందులో చెప్పారు. మొదటి 50 వేల మంది భారతీయులు బెనిఫిట్స్ పొందుతారని.. మంచి ఆదాయం పొందొచ్చని చెప్పడం వీడియోలో ఉంది.




### ఎలా కనిపెట్టామంటే?

పైన వీడియోలో ఎలాంటి వాస్తవం లేదు. ఈ పారిశ్రామిక వేత్తలు అలాంటి ఆటోమేటెడ్ యాప్ ఏదీ రూపొందించలేదు. ఈ వీడియోను ఏఐ ఉపయోగించి రూపొందించారు. వీడియోను మేం జాగ్రత్తగా పరిశీలించినప్పుడు ఆడియో, వీడియోలో లాగ్స్ గమనించాం. యాంకర్.. ఈ ప్రముఖుల పేర్లను కొన్ని సార్లు తప్పుగా చెప్పడం కూడా గమనించొచ్చు. వీడియోలో లిప్ సింక్ కూడా సరిగా లేదు.వీడియోను రివర్స్ ఇమేజ్ సెర్చ్ చేసినప్పుడు పూర్తి వివరాలు తెలిశాయి. 2020 మే నెలలో ఆంద్రియాస్ వాన్ డి లార్ అనే యూట్యూబ్ ఛానెల్ ప్రచురించిన ఇంటర్వ్యూ నుంచి నారాయణ మూర్తి క్లిప్ తీసుకున్నట్లు కనిపెట్టాం. మూర్తి దుస్తులు, వీడియో బ్యాక్ గ్రౌండ్ కూడా వైరల్ వీడియోతో సరిపోలింది.ఇక ముకేశ్ అంబానీని చూయించిన కీ ఫ్రేములు కూడా 2020 డిసెంబర్‌లో ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన వీడియోలో అదే విజువల్స్ ఉన్నాయి. ఈ ట్వీట్‌ను %చీఱుం% ఎక్స్‌లో ప్రచురించింది. దీనిని కూడా గూగుల్ రివర్స్ ఇమేజ్ సెర్చ్ ఉపయోగించి తెలుసుకున్నాం.వీడియో డీప్‌ఫేక్ కాదా అని విశ్లేషించేందుకు తెలుగు పోస్ట్ టీమ్ డీప్‌ఫేక్స్ అనాలిసిస్ యూనిట్ ఆఫ్ మిస్ ఇన్ఫర్మేషన్ కాంబ్ట్ అలయన్స్‌ను సంప్రదించింది. ఇది కూడా వైరల్ వీడియో ఏఐ రూపొందించినదని ధ్రువీకరించింది.హైవ్ మోడరేషన్ ఏఐ టూల్ ఉపయోగించినప్పుడు .. మొదటి 30 సెకన్ల వీడియో %చీశీ-ూ×% అని తెలిసింది. కానీ మిగతాది మాత్రం ఏఐతోనే మార్చినట్లు కనుగొన్నాం. ఎక్కువగా నీలేకని విజువల్స్‌లో ఆయన ఫ్రేమ్స్ చివరి వరకు జూమ్ చేసినప్పుడు ఏఐ అని తేలింది.ఇన్విడ్ వెరిఫై టూల్‌లో భాగమైన హియా వాయిస్ డిటెక్షన్ టూల్ ఉపయోగించి కూడా ఆడియో తనిఖీ చేశాం. %ఎఱఅఖ% ను ఉపయోగించగా వాయిస్‌లు ఏఐ ద్వారా రూపొందించినట్లు కనుగొన్నాం. ట్రూమీడియా ఆడియో, విజువల్ డిటెక్టర్లు, ఏఐ ద్వారా ఆడియోను మార్చినట్లు కనుగొంది.

### తీర్పు ఇదే..

కాబట్టి పారిశ్రామిక దిగ్గజాలంతా కలిసి నెలకు 3 మిలియన్ల వరకు ఆదాయం పొందేలా యాప్ రూపొందించినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో నిజం కాదు. దీనిని ఏఐ ద్వారానే సృష్టించారు. కాబట్టి.. వైరల్ అవుతున్న వాదనలో ఎలాంటి నిజం లేదు.



## తగ్గిన ధరలకు బ్రేక్.. మళ్లీ పుంజుకున్న బంగారం, వెండి ధరలు

బంగారం, వెండి ప్రియులకు బ్యాడ్ న్యూస్. ఎందుకంటే గత రెండు రోజులుగా తగ్గిన వీటి ధరలకు బ్రేక్ పడింది. బలమైన గ్లోబల్ ట్రెండ్, స్థానిక నగల వ్యాపారుల డిమాండ్ సహా పలు అంశాల నేపథ్యంలో బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు తిరిగి ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం దేశ రాజధానిలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ. 290 పెరిగి రూ.77,680కి చేరుకుంది. గత రెండు ట్రేడింగ్ సెషన్లలో బంగారం ధర రెండు వేలకుపైగా తగ్గడం విశేషం.

**ఇవే ధరలు**

ఇదే సమయంలో నేడు (నవంబర్ 28న) ఉదయం 6.25 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,520కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 71,060కి చేరింది. ఇక ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 77,680కి చేరుకోగా, 22 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములకు రూ. 71,210 స్థాయికి చేరుకుంది. మరోవైపు వెండి రేటు కూడా కిలోకు 200 రూపాయలకుపైగా పెరిగింది. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 06 - 04 - 2025



## వాళ్ల కోసం ఎంత త్యాగం చేసినా తప్పులేదు: కల్యాణ్ రామ్

"అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమాలోని అమ్మ పాత్రకి విజయశాంతిగారు ఒప్పుకోవడం వల్లే నేను ఈ సినిమా చేశాను. అమ్మలను గౌరవించడం మన బాధ్యత. వాళ్ల కోసం ఎంత త్యాగం చేసినా తప్పులేదు. మా సినిమాని అమ్మలందరికీ అంకితం ఇస్తున్నాం" అని హీరో కల్యాణ్ రామ్ అన్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో కల్యాణ్‌రామ్, సయీ మంజ్రేకర్ జోడీగా, విజయశాంతి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రం త్వరలో రిలీజ్ కానుంది. అజనీష్ లోకనాథ్ సంగీతం అందించిన ఈ సినిమాలోని 'నాయాల్ది..' అంటూ సాగే పాట లిరికల్ వీడియోను సోమవారం నరసరావుపేటలో రిలీజ్ చేశారు మేకర్స్. రఘురాం సాహిత్యం అందించిన ఈ పాటని నకాష్ అజీజ్, సోనీ కొమాండూరి పాడారు. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో కల్యాణ్ రామ్ మాట్లాడుతూ%–%"ఈ వేడుక చూస్తుంటే పాట రిలీజ్‌లా లేదు.. 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సక్సెస్‌మీట్‌లా ఉంది" అన్నారు. "పల్నాటి పౌరుషం కల్యాణ్‌రామ్‌గారి క్యారెక్టర్‌లో కనిపిస్తుంది" అన్నారు ప్రదీప్ చిలుకూరి. "ఈ సాంగ్‌ను పల్నాడులో లాంచ్ చేయడం చాలా గర్వంగా ఉంది" అని అశోక్ వర్ధన్ చెప్పారు.

ఎన్టీఆర్.. సీఎం..సీఎం

ఈ పాట ఈవెంట్‌కి కల్యాణ్‌రామ్ వచ్చింది మొదలు ఎన్టీఆర్ సీఎం అంటూ అభిమానులు పెద్దగా నినాదాలు చేశారు. హీరో ఎన్టీఆర్ ఫ్లెక్సీని ప్రద ర్శిస్తూ సీఎం.. సీఎం.. అనే నినాదాలతో హోరెత్తించారు.

## టాలెంట్‌తో పనిలేదు.. అలాంటి వాళ్లకే ఛాన్సులు ఇస్తున్నారు

టాలెంట్ ఎంత ఉన్నా సరే చిత్రపరిశ్రమలో రాణించడం చాలా కష్టమని ఢిల్లీ బ్యూటీ 'పాయల్ రాజ్‌పుత్' అన్నారు. దర్శకుడు అజయ్ భూపతి సినిమాతో ప్రేక్షకులను మెప్పించిన ఈ బ్యూటీ హిట్ కొట్టింది. ఈ సినిమాతోనే ఆమె తెలుగు వారికి దగ్గరైంది. ఈ మూవీ తర్వాత ఆమె వరుస సినిమాలు చేసినప్పటికీ ఏదీ ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. అయితే, చాలారోజుల గ్యాప్ తర్వాత వచ్చిన 'మంగళవారం' సినిమాలో తన నటనతో విశ్వరూపం చూపింది. ఈ సినిమా భారీ విజయం అందుకోవడమే కాకుండా ఒక నటిగా ఆమెకు మంచి మార్కులే పడ్డాయి. 'మంగళవారం'లోని నటనకు గాను జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఉత్తమ నటిగా పాయల్ అవార్డ్ అందుకుంది. అయితే, ఈ సినిమా తర్వాత ఆమెకు భారీ ఛాన్సులు వస్తాయని అందరూ ఆశించారు. కానీ, అలాంటిది ఏమీ జరగలేదు. ఈ క్రమంలో తాజాగా ఇండస్ట్రీపై పాయల్ ఒక పోస్ట్ చేసింది. ఒక నటిగా రాణించడం అనేది అన్నింటికంటే చాలా కష్టంతో కూడుకున్న విషయం. ప్రతిరోజు కూడా అనిశ్చిత భారంతోనే మొదలౌతుంది. ఎందుకంటే నేను ప్రతిరోజూ ప్రతిభను కప్పివేసే నెపోటిజం (బంధుప్రీతి ), పక్షపాతంతో నిండి ఉన్న ప్రపంచంలోకి అడుగుపెడుతున్నాను. నాకొక సందేహం ఉంది. నేను అంకితభావంతో ఎంతో కష్టపడుతున్నప్పటికీ వెలుగులు కనిపించడం లేదు. ఆధిపత్యం చెలాయించే ఈ ప్రపంచంలో నిజంగానే రాణించగలనా అనే సందేహం వస్తుంది. అవకాశాలు వచ్చినట్టే వచ్చే చేయి జారిపోతున్నాయి. కొందరు తమ ఇంటిపేరు ఉపయోగించుకొని ఛాన్సులు తెచ్చుకుంటే మరికొందరు సరైన ఏజెంట్స్ ద్వారా దక్కించుకుంటున్నారు. ఇలాంటివి నేను చాలా గమనించాను. ఇలాంటి ప్రదేశంలో నేను రాణించగలనా అనే సందేహం వస్తుంటుంది.' అని పాయల్ అన్నారు. మంగళవారం (2023) తర్వాత పాయల్ రాజ్‌పూత్ మరో సినిమా నటించలేదు. అంతటి భారీ విజయాన్ని అందుకున్న ఆమెకు అవకాశాలు రాకపోవడం ఏంటి అంటూ నెటిజన్లు కామెంట్ల రూపంలో తెలుపుతున్నారు. కాస్త ఓపిక పడితే తప్పకుండా మంచి ఛాన్సులు వస్తాయని సోషల్‌మీడియా ద్వారా ఆమెకు చెబుతున్నారు. పాయల్ ట్వీట్‌ను తమ అభిమాన హీరోలు, దర్శకులకు ట్యాగ్ చేస్తూ ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ రిక్వెస్ట్ చేయడం విశేషం. అలా పాయల్‌పై తమ అభిమానాన్ని చాటుతున్నారు.





## పా.రంజిత్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన అక్కినేని కోడలు!

అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం (%ఎవ్‌బజుఎ%) అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే శోభితకు ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.



## ఆ లిప్ లాక్ సీన్ వలన సిమ్రాన్ జీవితంలో బ్రేకప్ స్టోరీనా?

అందాల ముద్దుగుమ్మ సిమ్రాన్ సిమ్రాన్.. ఇప్పటి తరానికి తెలీదు కానీ.. అసలు ఒకప్పుడు సిమ్రాన్ అంటే సంచలనం. 90,2000ల దశకాల్లో సిమ్రాన్ అంటే అభిమానులు పిచ్చెక్కిపోయేవారు. హీరో ఎవరా అని కూడా ఆలోచించకుండా సిమ్రాన్ కోసమే ప్రేక్షకులు థియేటర్స్‌కి వెళ్లేవారు.. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున, మహేష్ బాబు వంటి హీరోలతో నటించి స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది సిమ్రాన్. సమరసింహా రెడ్డి, నరసింహ నాయుడు, కలిసుందాం రా వంటి హిట్ సినిమాలతో తెలుగులో తన స్థాయిని పెంచుకున్న సిమ్రాన్, కోలీవుడ్‌లోను స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. అయితే ఆమెకి సంబంధించి అనేక గాసిప్‌లు నెట్టింట హల్‌చల్ చేశాయి. సిమ్రాన్, ముందుగా విజయ్‌తో ప్రేమలో ఉందని, , ఆ తర్వాత రాజు సుందరం అనే కొరియోగ్రాఫర్‌తో రిలేషన్ పెట్టుకుందని, వారద్దరి మధ్య సీక్రెట్ ఎంగేజ్‌మెంట్ కూడా జరిగిందని, కాకపోతే కొన్ని కారణాల వలన కొన్నాళ్లకే ముగిసిందని టాక్. అయితే సిమ్రాన్ రాజు సుందరంని చాలా గాఢంగా ప్రేమించింది కాని, తమ ప్రేమను పెళ్లిగా మార్చుకోలేపోయిందని అంటారు. అందుకు దీనిని కారణంగా కూడా చూపిస్తున్నారు. సిమ్రాన్ అప్పట్లో కమల్ హాసన్‌తో వరుస సినిమాల్లో నటించింది. బ్రహ్మాచారి, పంచతంత్రం, పమ్మల్ కె.సంబంధం వంటి సినిమాల్లో నటించగా, ఆ సమయంలో కమల్ హాసన్‌తో కూడా రిలేషన్ షిప్ మెయింటైన్ చేసిందనే ప్రచారం నడిచింది. అయితే బ్రహ్మాచారి అనే సినిమాలో కమల్ హాసన్‌తో లిప్‌లాక్ సీన్ చేయడం రాజు సుందరంతో ఆమె సంబంధాన్ని దెబ్బతీసిందని అప్పట్లో ఎన్నో వార్తలు వచ్చాయి. సిమ్రాన్‌ను కమల్‌కు దూరంగా ఉండాలని రాజ సుందరం ఆదేశించిన ఆమె కమల్‌తో క్లోజ్‌గా మూవ్ కావడంతోనే రాజ సుందరం బ్రేకప్ చెప్పినట్టు అప్పుడు జోరుగా ప్రచారం సాగింది. మరోవైపు కమల్ హాసన్, సారిక నుంచి విడిపోయిన తర్వాత సిమ్రాన్‌తో ప్రేమలో పడ్డారని, అయితే ఇద్దరి మధ్య కొన్ని భిన్నాభిప్రాయాలు రావడం వల్ల.. కమల్ హాసన్ తన ప్రేమను గౌతమీతో కంటిన్యూ చేశారనే ప్రచారం కూడా సాగింది. ఇక రాజ సుందరంతో బ్రేకప్ తర్వాత సిమ్రాన్ దీపక్ బగ్గా అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ప్రస్తుతం తమిళంలో పలు షోలకు సిమ్రాన్ జడ్జీగా వ్యవహరిస్తున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332